ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

# నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -195 పేజీలు - 08 వెల - 04/- శనివారం 10 మే 2025

# పాక్ డ్రోన్ దాడులు

## తిప్పికొట్టిన భారత్

**త్రివిధ దళాలతో ప్రధాని భేటీ**

**గుజరాత్‌లో చర్యలపై సిఎంతో ఆరా**

**అవసరమైతే అత్యవసర అధికారాలు**

**ఉపయోగించుకోవాలని సిఎస్‌లకు లేఖ**





### భారత్‌లోని 36 సరిహద్దు ప్రాంతాలపై పాకిస్థాన్ డ్రోన్ల దాడి

**భారత సైనిక స్థావరాలు, ప్రార్థనా మందిరాలే లక్ష్యంగా దాడులు**

**పౌర విమానాలను రక్షణ కవచంగా పాక్ వాడుతోందని భారత్ ఆరోపణ**

న్యూఢిల్లీ, మే 9ఆంధ్ర ప్రగతి:భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రమైన క్రమంలో తాజా పరిణామాలను సమీక్షించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం సాయంత్రం త్రివిధ దళాధిపతులతో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. డ్రోన్లు, క్షిపణులతో పాకిస్థాన్ దాడులకు తెగబడటం.. భారత్ సైతం వాటిని దీటుగా తిప్పికొట్టిన తరుణంలో ఈ భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ సమావేశంలో సీడీఎస్ అనిల్ చౌహాన్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ కూడా పాల్గొన్నారు. మిగతాది 2లో...

## జవాన్ మురళీ నాయక్

# వీరమరణం..

**నేలకు ఒరిగిన సత్యసాయి జిల్లాకు చెందిన మురళీ నాయక్**

**తీవ్ర దిగ్భ్రాంతి చెందిన సిఎం, డిప్యూటీ సిఎంలు**

**కుటుంబానికి అండగా ఉంటామని ప్రకటన**




న్యూఢిల్లీ/అమరావతి మే 9ఆంధ్ర ప్రగతి:: భారత్, పాకిస్తాన్‌ల మధ్య జరుగుతున్న యుద్ధంలో ఓ తెలుగు జవాన్ వీర మరణం పొందాడు. శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్ల మండలం, కల్లితాండ పంచాయతీకి చెందిన మురళీ నాయక్ యుద్ధ భూమిలో కన్నుమూశాడు. మురళీ నాయక్ మరణంతో స్వగ్రామంలో విషాదం నెలకొంది. తల్లిదండ్రులు శ్రీరాం నాయక్, జ్యోతీ బాయిలు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఈ వీర జవాన్ ఈ దంపతుల ఏ-కై-క సంతానం కావటం గమనార్హం. వీర జవాన్ మురళీ నాయక్ మరణంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించారు. మిగతాది 2లో...

## స్వదేశీ క్షిపణి ఆకాశ్ సత్తా..




**పాకిస్థాన్ దాడులను సమర్థవంతంగా తిప్పికొడుతున్న భారత్**

**భారత లక్ష్యాలపై దాడులను నిరోధించడంలో విజయవంతం**

**ఆర్మీ వైమానిక దళాల వద్ద పాక్ సరిహద్దులో మోహరింపు**

**రక్షణ శాఖ అధికారుల ద్వారా ఏఎన్ఐకి వెల్లడి**

# పేదరికం లేని సమాజమే నా లక్ష్యం

## జులై 10వ తేదీన హంద్రీనీవా నీటిని విడుదల

- పేదవారు పైకి వచ్చేవరకు పోరాడుతా
- అభివృద్ధి చెందిన వారు పేదలకు సాయపడాలి
- ఎదరికం చదువుకు అడ్డం కారాదన్నదే లక్ష్యం
- హంద్రీనీవా పనులను పరిశీలించిన చంద్రబాబు
- ఉరవకొండ నియోజకవర్గంలో చంద్రబాబు పర్యటన
- రూ.3,873 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు వెల్లడి





రాయలసీమ ప్రాంతానికి జీవనాడి అయిన హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టు ద్వారా జూలై 10వ తేదీన నీటిని విడుదల చేయనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గంలోని చాయాపురంలో హంద్రీనీవా పనులను నేడు క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం ఏర్పాటు చేసిన ప్రజావేదికలో ఆయన ప్రసంగించారు. ప్రాజెక్టులో ఫేజ్-1, ఫేజ్-2 కింద చేపడుతున్న 554 కిలోమీటర్ల కాలువ లైనింగ్, వెడల్పు పనుల కోసం ప్రభుత్వం రూ.3,873 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు వెల్లడించారు. మిగతాది 2లో...

## విచారణకు సజ్జల

**మంగళగిరి టీడీపీ ఆఫీస్‌పై దాడి కేసు.**

**గుంటూరు సీఐడీ ప్రాంతీయ కార్యాలయంలో విచారణ**

**సీఐడీ కార్యాలయం వద్ద పోలీసుల మోహరింపు**

**తోడుగా మాజీ మంత్రులు అంబటి, విడదల రజని**



మే 9ఆంధ్ర ప్రగతి:
వైసీపీ ప్రభుత్వ హయాంలో మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై జరిగిన దాడి ఘటనకు సంబంధించిన కేసులో వైసీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి నేడు విచారణకు హాజరయ్యారు. గుంటూరులోని సీఐడీ ప్రాంతీయ కార్యాలయంలో జరిగిన విచారణకు మరో నేత దేవినేని అవినాష్‌తో కలిసి హాజరయ్యారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంపై జరిగిన దాడి అప్పట్లో సంచలనమైంది. ఈ ఘటనకు సంబంధించి సజ్జల రామకృష్ణారెడ్డిపై కేసు నమోదైంది. ఈ నేపథ్యంలో, సీఐడీ అధికారులు జారీ చేసిన నోటీసుల మేరకు గుంటూరులోని సీఐడీ ప్రాంతీయ కార్యాలయంలో విచారణకు హాజరయ్యారు.
మిగతాది 2లో...

## తెలంగాణ ప్రభుత్వం 'ఆపరేషన్ చేయూత'

### 38 మంది మావోయిస్టుల లొంగుబాటు



**ఛత్తీస్‌గఢ్‌లో వివిధ కేడర్లలో పనిచేసిన సభ్యులు**

**లొంగిపోయినవారికి తక్షణ ఆర్థిక సహాయం అందజేత**

**ఈ ఏడాది ఇప్పటివరకు 265 మంది లొంగిపోయినట్లు పోలీసులు వెల్లడి**

తెలంగాణ ప్రభుత్వ కల్పిస్తున్న పునరావాస విధానాలు, శాంతియుత జీవనంపై ఆశతో, నిషేధిత సీపీఐ-మావోయిస్టు పార్టీకి చెందిన 38 మంది సభ్యులు శుక్రవారం నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పోలీసుల ఎదుట లొంగిపోయారు. మిగతాది 2లో...

## అనాథ పిల్లలకు అండగా పవన్ కళ్యాణ్ వేతనం

**ఒక్కొక్కరికీ రూ. 5వేల చొప్పున సాయం...**

**మిగిలిన వేతనం వారి బాగోగులకే**

**ప్రతి నెలా ఇంటి వద్దనే అందించేలా ప్రణాళికలు**

**పదవి ఉన్నంతకాలం సాయం కొనసాగుతుందని ప్రకటించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి**

**పిఠాపురం నియోజకవర్గంలో కన్నవారు దూరమైన బిడ్డలతో మాటామంతీ**



'పిఠాపురం మే 9ఆంధ్ర ప్రగతి:
'పిఠాపురం నియోజకవర్గ ప్రజలు ఎంతో నమ్మకంతో శాసనసభ్యుడిగా గెలిపించారు. వారి ఆకాంక్షలకు అనుగుణంగా నియోజకవర్గ అభివృద్ధితోపాటు సమస్యలను పరిష్కరించడం నా బాధ్యత' అని ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు పేర్కొన్నారు. పిఠాపురం ప్రజలు ఇచ్చిన అధికారం ద్వారా వచ్చిన జీతాన్ని అక్కడే వినియోగించాలని నిర్ణయించుకున్నాను... అందులో భాగంగా నియోజకవర్గం పరిధిలోని తల్లిదండ్రులు లేని బిడ్డల భవిష్యత్తు కోసం ఆ మొత్తం ఇస్తున్నట్టు తెలిపారు. మిగతాది 2లో...

## 'జెడ్ ప్లస్' భద్రత పునరుద్ధరించాలన్న జగన్...

**హైకోర్టులో విచారణ వాయిదా**

**జెడ్ ప్లస్ కేటగిరీ భద్రతపై ఏపీ హైకోర్టును ఆశ్రయించిన జగన్**

**ప్రాణహాని ఉందని పిటీషన్‌లో పేర్కొన్న మాజీ సీఎం**

**ఇరువర్గాల వాదనలు విన్న కోర్టు...**

**తదుపరి విచారణ వేసవి తర్వాతకు వాయిదా**



## జవాన్ మురళీ నాయక్ వీరమరణం..





(మొదటి పేజీ తరువాయి)

ఈ మేరకు శుక్రవారం తన ట్విటర్ ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. ' దేశ రక్షణలో శ్రీ సత్యసాయి జిల్లా, పెనుకొండ శాసన సభ నియోజకవర్గం, గోరంట్ల మండలానికి చెందిన మురళీ నాయక్ అనే సైనికుడు ప్రాణాలు కోల్పోవడం విషాదకరం. దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుడు మురళీ నాయక్‌కు నివాళులు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా జమ్మూ కాశ్మీర్ యుద్ధ భూమిలో పోరాడుతూ.. రాష్ట్రానికి చెందిన మురళీ నాయక్ వీరమరణం పొందడం తనను తీవ్ర ఆవేదనకు గురిచేసిందని రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. మురళీ నాయక్ చూపిన ధైర్య,సాహసాలు రాష్ట్రానికే గర్వకారణమని పేర్కొన్నారు. మురళీ నాయక్ పార్థివ దేహానికి రాష్ట్ర ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు జరిపిస్తామని తెలిపారు. ఆయన కుటుంబానికి అన్నివిధాలా అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. మురళి నాయక్ మృతి చెందడంతో వీర జవానుకు పలువురు నేతలు నివాళులర్పించారు. ఎపి డిప్యూటి సిఎం శుక్రవారం పోస్టు పెడుతూ ...ఆపరేషన్ సిందూర్ లో భాగంగా జమ్మూ కాశ్మీర్ యుద్ధభూమిలో పోరాడుతూ మన రాష్ట్రానికి చెందిన మురళి నాయక్ వీరమరణం పొందడం నన్ను తీవ్ర ఆవేదనకు గురిచేసింది. మురళి నాయక్ చూపిన ధైర్య, సాహసాలు రాష్ట్రానికే గర్వకారణం. మురళీ నాయక్ పార్థివ దేహానికి రాష్ట్రప్రభుత్వ అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు జరిపిస్తాం. ఆయన కుటుంబానికి అన్నివిధాలా అండగా నిలుస్తామని పేర్కొన్నారు.

## సీఐడీ విచారణకు సజ్జల

(మొదటి పేజీ తరువాయి)

విచారణకు వస్తున్న సజ్జల రామకృష్ణారెడ్డి వాహనాన్ని పోలీసులు కోర్టు రోడ్డు వద్దనే నిలిపివేశారు. దీంతో ఆయన అక్కడి నుంచి సీఐడీ కార్యాలయం వరకు నడుచుకుంటూ వెళ్లారు. సజ్జలకు సంఘీభావంగా మాజీ మంత్రులు అంబటి రాంబాబు, విడదల రజిని, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి తదితరులు సీఐడీ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐడీ కార్యాలయం పరిసరాల్లో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కేసులో సజ్జల రామకృష్ణారెడ్డి, దేవినేని అవినాష్‌ల వాంగ్మూలాలను సీఐడీ అధికారులు నమోదు చేసినట్లు సమాచారం.

## 'జెడ్ ప్లస్' భద్రత పునరుద్ధరించాలన్న జగన్...

### హైకోర్టులో విచారణ వాయిదా

ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి హైకోర్టులో నిరాశ ఎదురైంది. తనకు జెడ్ ప్లస్ కేటగిరీ భద్రతను పునరుద్ధరించాలని, ఈ మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించాలని కోరుతూ ఆయన గురువారం ఏపీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై హైకోర్టు శుక్రవారం విచారణ చేపట్టింది. ఇరువర్గాల వాదనలు విన్న న్యాయస్థానం... తదుపరి విచారణను వేసవి తర్వాతకు వాయిదా వేసింది. తనకు ఉన్న ప్రాణహాని దృష్ట్యా సీఆర్‌పీఎఫ్ లేదా ఎన్ఎస్‌జీలతో సెక్యూరిటీ కల్పించాలని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వాన్ని జగన్ అభ్యర్థించారు. తన నివాసం, కార్యాలయం వద్ద పటిష్టమైన భద్రతతో పాటు, జామర్లు, పూర్తిస్థాయిలో పనిచేసే బుల్లెట్ ప్రూఫ్ వాహనాన్ని సమకూర్చాలని కోరారు. అయితే, కేంద్రం పట్టించుకోకపోవడంతో న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. తనకు తగిన భద్రత కల్పించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించాలని కోర్టును విన్నవించారు. తనకు జెడ్ ప్లస్ కేటగిరీ భద్రతను పునరుద్ధరించాలని కోరారు. ఈ సందర్భంగా, రాష్ట్రంలో ప్రభుత్వం మారిన తర్వాత ఎలాంటి ముందస్తు సమాచారం గానీ, నోటీసు గానీ ఇవ్వకుండా తన భద్రతను భారీగా తగ్గించేశారని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు.

## అనాథ పిల్లలకు అండగా

(మొదటి పేజీ తరువాయి)

పదవి ఉన్నంతకాలం వచ్చే జీతం మొత్తాన్ని ఆ బిడ్డల సంక్షేమానికి వినియోగించనున్నట్టు స్పష్టం చేశారు. శుక్రవారం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో పిఠాపురం నియోజకవర్గానికి చెందిన 42 మంది అనాథ పిల్లలకు శ్రీ పవన్ కళ్యాణ్ గారు తన వేతనం నుంచి ఒక్కొక్కరికీ నెలకి రూ. 5 వేల చొప్పున రూ. 2,10,000 ఆర్థిక సాయం అందించారు. జీతంలో మిగిలిన మొత్తాన్ని కూడా వారి బాగోగులు చూసేందుకే ఖర్చు చేయనున్నట్టు ప్రకటించారు. శుక్రవారం అందుబాటులో ఉన్న 32 మందికి శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్వయంగా సాయాన్ని అందజేశారు. మిగిలిన పది మందికీ జిల్లా యంత్రాంగం ద్వారా ఆ మొత్తాన్ని అందిస్తామని తెలిపారు. ప్రతి నెలా ఈ సాయం వారి ఇళ్ల వద్దే అందించేలా ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని శాసన సభ్యుడిగా ఎన్నికైన తర్వాత వేతనం తీసుకోకూడదని నిర్ణయించుకున్నాను. ప్రజలకు జవాబుదారీతనంగా ఉండాలన్న భావనతోనే వేతనం తీసుకున్నాను. వేతనం రూపంలో తీసుకున్న ఆ మొత్తాన్ని నన్ను గెలిపించిన పిఠాపురం నియోజకవర్గం పరిధిలో కన్నవారు దూరమైన పిల్లల భవిష్యత్తు కోసం, వారి చదువుల ఖర్చు చేయాలనుకున్నాను. ప్రభుత్వం, పదవి ఉన్నంతకాల జీతం మొత్తం అనాథ బిడ్డల సంక్షేమానికి వినియోగిస్తాను" అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ శ్రీ మైలవరపు కృష్ణ తేజ, కాకినాడ జిల్లా కలెక్టర్ శ్రీ షణ్మోహన్ సగిలి, పాడా ప్రాజెక్ట్ డైరెక్టర్ చైత్ర వర్షిణి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వం 'ఆపరేషన్ చేయూత'

### 38 మంది మావోయిస్టుల లొంగుబాటు

మే 9ఆంధ్ర ప్రగతి:

తెలంగాణ ప్రభుత్వ కల్పిస్తున్న పునరావాస విధానాలు, శాంతియుత జీవనంపై ఆశతో, నిషేధిత సీపీఐ-మావోయిస్టు పార్టీకి చెందిన 38 మంది సభ్యులు శుక్రవారం నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఛత్తీస్‌గఢ్‌లో వివిధ హోదాల్లో పనిచేస్తున్న వీరు జనజీవన స్రవంతిలో కలిసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఎదుట ఈ 38 మంది మావోయిస్టులు లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో ఇద్దరు పార్టీ సభ్యులు, 16 మంది మిలీషియా సభ్యులు, ఏడుగురు గ్రామ కమిటీ సభ్యులు, ఆరుగురు క్రాంతికారి ఆదివాసీ మహిళా సంఘటన్ సభ్యులు, ముగ్గురు చేతన నాట్యమంచ్ సభ్యులు, నలుగురు గెరిల్లా రివల్యూషనరీ డిస్ట్రిక్ట్ సభ్యులు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. లొంగిపోయిన వారికి పునరావాసం నిమిత్తం ప్రభుత్వం తరపున తక్షణ ఆర్థిక సహాయంగా చెక్కులను ఎస్పీ అందజేశారు.తెలంగాణ ప్రభుత్వం లొంగిపోయిన మావోయిస్టుల సంక్షేమం కోసం తీసుకుంటున్న చర్యలు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ సంయుక్తంగా గిరిజన ప్రాంతాల్లో చేపడుతున్న 'ఆపరేషన్ చేయూత' వంటి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి తెలుసుకున్న వీరు, మావోయిజం మార్గాన్ని వీడి, తమ కుటుంబ సభ్యులతో ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని నిర్ణయించుకున్నారని ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న పునరావాస సౌకర్యాలకు ఆకర్షితులై వివిధ కేడర్ల మావోయిస్టులు ఆయుధాలు వీడి లొంగిపోతున్నారని ఎస్పీ పేర్కొన్నారు.

# పేదరికం లేని సమాజమే నా లక్ష్యం



అనంతపురం, మే 9ఆంధ్ర ప్రగతి:

పేదవాడు ఆకలితో ఉంటే సమాజానికి మంచిది కాదని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. ఆర్థిక అసమానతలు తగ్గించడమే తమ ప్రభుత్వం లక్ష్యం అని అన్నారు.

పేదరికం వల్ల ఎవరికీ చదువుకోలేని పరిస్థితి రాకూడదని అన్నారు. అండదండలు లేక ఎంతో మంది యువత కూలీలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతపురం జిల్లాలో హంద్రీనీవా పనులను పరిశీలించిన సీఎం.. అక్కడ జరుగుతున్న పనుల తీరును గమనించారు. ఈ సందర్భంగా ఏర్పాటు- చేసిన సభలో మాట్లాడుతూ.. సమాజాన్ని ఆసరా చేసుకొని బాగుపడిన వారు ఆలోచించాలి. ఇంకా ఎంతోమంది పేదరికంలో ఉన్నారు. పేదవాళ్లను పైకి తీసుకొచ్చేందుకు తమ పరిధిలో చేయూత ఇవ్వాలి. కింద స్థాయిలో ఉన్న 20శాతం మందికి అండగా నిలుద్దాం. సూచనలు, సలహాలే కాదు.. అవసరమైతే కాస్త డబ్బు ఖర్చు చేద్దాం. ఆర్థిక అసమానతలు తగ్గించడమే మా ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. పేదవారి జీవితాల్లో వెలుగులు తెచ్చేవరకు వారితోనే ఉంటానని చంద్రబాబు చెప్పారు. కష్టపడి చదువుకుని పైకి వచ్చినవారు ఎంతో మంది ఉన్నారని, సరైన సమయంలో సరైన గైడెన్స్ ఉంటేనే జీవితంలో పైకి రాగలమని తెలియజేశారు. వాట్సప్ గవర్నెన్స్ ద్వారా అనేక సేవలు అందుబాటులోకి తెచ్చామని, మనం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. టెక్నాలజీ సరిగా వాడుకుంటే మనం ముందుకెళ్లగలమన్నారు. మన భూముల్లో ఏయే పంటల పండుతాయో తెలుసుకునే టెక్నాలజీ వచ్చిందని, నేరాలు చేసి ఎవరూ తప్పించుకోలేరని, సిసి కెమెరాలు, డ్రోన్లు ఉన్నాయని చంద్రబాబు స్పష్టం చేశారు.

పేదవాడు ఆకలితో ఉంటే సమాజానికి మంచిది కాదు. వారి జీవితాల్లో వెలుగులు తెచ్చేవరకు మీతోనే ఉంటా. కష్టపడి చదువుకుని పైకి వచ్చినవారు ఎంతోమంది ఉన్నారు. సరైన సమయంలో సరైన గైడెన్స్ ఉంటేనే జీవితంలో పైకి రాగలం. వాట్సప్ గవర్నెన్స్ ద్వారా అనేక సేవలు అందుబాటులోకి తెచ్చాం. పనుల కోసం మీరు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు. 2029 నాటికి పేదరికం లేని సమాజమే నా లక్ష్యం. ఆర్థిక అసమానతలను తగ్గిస్తాం. టె-క్నాలజీ సరిగా వాడుకుంటేనే మనం ముందుకెళ్లగలమని అన్నారు. శ్రీసత్యసాయి జిల్లాకు చెందిన జవాన్ మురళీ నాయక్ వీర మరణం పట్ల సీఎం చంద్రబాబు సభలో రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం ప్రకటించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మురళీ నాయక్ కుటుంబానికి తమ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. దేశాన్ని రక్షించగలిగిన సమర్థత ఉన్న నాయకుడు మోదీ ఒక్కరే. మన దేశం.. ఉగ్రవాదానికి ఎప్పటికీ వ్యతిరేకం. ప్రజాస్వామ్యంలో



ఉగ్రవాదానికి స్థానం లేదు. ప్రపంచంలో ఉగ్రవాదానికి చోటులేదని మోదీ ఏనాడో చెప్పారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాదులను మట్టు-బెట్టిన ప్రభుత్వం కేంద్రంలో ఉంది. సరిహద్దుల్లో పాకిస్థాన్ కవ్వింపు చర్యలకు పాల్పడుతోంది. దేశానికి సేవ చేసేందుకు యువత సైన్యంలో చేరుతున్నారు. సైన్యానికి మనమంతా అండగా ఉంటూ.. వారి పోరాటానికి మద్దతు ఇవ్వాలని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మంత్రులు నిమ్మల రామానాయుడు,పయ్యావుల కేశవ్, స్థానిక ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎంకుగనంగాస్వాగతం పలికారు.

# స్వదేశీ క్షిపణి ఆకాశ్ సత్తా..

మే 9ఆంధ్ర ప్రగతి:

భారతదేశం స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన ఆకాశ్ క్షిపణి వ్యవస్థ, పొరుగు దేశం పాకిస్థాన్ నుంచి ఎదురయ్యే దాడులను సమర్థవంతంగా తిప్పికొడుతోందని రక్షణ శాఖ వర్గాలు వెల్లడించాయి. భారత లక్ష్యాలపై పాక్ చేసే కుయుక్తులను భగ్నం చేయడంలో ఈ 'మేడ్ ఇన్ ఇండియా' ఆయుధం కీలక పాత్ర పోషిస్తోందని ఏఎన్ఐ వార్తా సంస్థకు అధికారులు తెలిపారు.భారత సాయుధ దళాలు "మేడ్ ఇన్ ఇండియా" ఆకాశ్ ఉపరితలం నుంచి గగనతలానికి ప్రయోగించే వాయు రక్షణ క్షిపణి వ్యవస్థను పాకిస్తాన్ దాడులను నిరోధించడానికి విజయవంతంగా ఉపయోగిస్తున్నాయని రక్షణ శాఖ అధికారులు ఏఎన్ఐకి వివరించారు. భారత సైన్యం మరియు భారత వైమానిక దళం రెండూ ఈ క్షిపణి వ్యవస్థలను పాకిస్తాన్ సరిహద్దు పొడవునా మోహరించినట్లు వారు పేర్కొన్నారు."భారత లక్ష్యాలపై పాకిస్థాన్ చేసే దాడులను తిప్పికొట్టడంలో



'మేడ్ ఇన్ ఇండియా' ఆకాశ్ గగనతల రక్షణ క్షిపణి వ్యవస్థను భారత సాయుధ దళాలు సమర్థవంతంగా ఉపయోగిస్తున్నాయి. భారత సైన్యం, వాయుసేన రెండూ పాక్ సరిహద్దు వెంబడి ఈ క్షిపణి వ్యవస్థను కలిగి ఉన్నాయి" అని రక్షణ శాఖ అధికారులు స్పష్టం చేశారు.స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందిన ఈ ఆకాశ్ క్షిపణి వ్యవస్థ, భారత రక్షణ సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేయడమే కాకుండా, ఆత్మనిర్భర్ భారత్ లక్ష్య సాధనలో ఒక మైలురాయిగా నిలుస్తోంది. సరిహద్దు ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా తక్షణమే స్పందించి, శత్రువుల ప్రయత్నాలను విఫలం చేసేందుకు ఈ వ్యవస్థలు నిరంతరం సన్నద్ధంగా ఉన్నాయని అధికార వర్గాలు తెలిపాయి. ఈ పరిణామం, భారత రక్షణ రంగ స్వావలంబనను మరోసారి ప్రపంచానికి చాటిచెప్పింది.

# పాక్ డ్రోన్ దాడులు





(మొదటి పేజీ తరువాయి)

అంతకుముందు కేంద్ర హోంమంత్రి అమిత్ షా.. బీఎస్ఎఫ్, సీఐఎస్ఎఫ్, హోంశాఖలోని సీనియర్ అధికారులతో భేటీ అయ్యారు. సరిహద్దుల్లో, విమానాశ్రయాల్లో భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత ముదురుతున్నాయి. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తోన్న పాక్.. ఇప్పుడు మనపై రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతోంది. డ్రోన్లు, క్షిపణులతో దాడులకు యత్నిస్తోంది. వీటిని భారత బలగాలు సమర్థంగా తిప్పికొడుతున్నాయి. ఈ పరిణామాలను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. తాజాగా ఆయన గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్‌తో ఫోన్‌లో మాట్లాడారు. సరిహద్దుల్లో ఉద్రిక్తతలు పెరుగుతున్న వేళ భద్రతా సన్నద్ధతపై ప్రధాని ఆరాతీసి ప్రస్తుత పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. భద్రతాపరంగా సున్నిత ప్రాంతాలైన కచ్, బనస్కంతా, పటాన్, జామ్‌నగర్‌లో పౌరుల భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యల గురించి అడిగారు. ఇవన్నీ పాక్‌తో సరిహద్దు కలిగిన ప్రాంతాలు. ప్రస్తుతం శత్రు దేశం నుంచి దాడుల ముప్పు పొంచి ఉన్న వేళ.. సరిహద్దు జిల్లాల్లో యంత్రాంగం అప్రమత్తమైంది. ఎప్పటికప్పుడు అధికారులు ప్రజలకు సూచనలు జారీ చేస్తున్నారు. మరోవైపు, ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో కేంద్రం కీలక చర్యలు చేపడుతోంది. ఇప్పటికే రక్షణశాఖ ఉన్నత స్థాయి భేటీ నిర్వహించగా.. ఆర్థిక, హోం, ఆరోగ్య శాఖల్లోనూ వరుస సమావేశాలు జరుగుతున్నాయి. తమ మంత్రివర్గంలోని ఉన్నతాధికారులతో ఆయా కేంద్రమంత్రులు భేటీ అయ్యారు. సరిహద్దు రాష్ట్రాల్లో పరిస్థితులు, ఆర్థికపరంగా సన్నద్ధత, ఆరోగ్య సేవల అందుబాటు- తదితర అంశాలపై చర్చించారు. పాకిస్తాన్‌తో యుద్ధ వాతావరణం నేపథ్యంలో కేంద్ర హోం శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ సందర్భంగా అన్ని రాష్ట్రాల సీఎస్‌లకు లేఖలు రాసింది. 1968 సివిల్ డిఫెన్స్ చట్టంలోని రూల్ 11 వినియోగించుకోవాలని ఆ లేఖలో తెలిపింది. అయితే, రూల్ 11 ప్రకారం సైరన్ వంటి అత్యవసర పరికరాలు కొనేందుకు పూర్తి అధికారం ఇస్తున్నట్లు- ప్రకటించింది. ఇక, అవసరమైతే అత్యవసర అధికారాలు ఉపయోగించుకోవాలని కేంద్ర హోంశాఖ వెల్లడించింది. అయితే, భారత్ లోని సరిహద్దు నగరాల్లో పాకిస్తాన్ దాడి చేస్తుందనే ముందస్తు సమాచారంతో ఇప్పటికే దేశవ్యాప్తంగా ఉన్న నగరాల్లో భద్రతాను పటిష్టం చేశారు. ఇక, ప్రజలను అలర్ట్ చేయడానికి సైరన్ లను ఉపయోగిస్తుంది భద్రతా దళాలు. ఇందులో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వాలు అలర్ట్ గా ఉండి పౌరుల భద్రతకు పూర్తి స్థాయిలో కట్టు-బడి ఉండాలని సూచనలు చేసింది.

భారత్‌లోని కీలక సరిహద్దు ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని పాకిస్థాన్ గురువారం రాత్రి భారీ స్థాయిలో డ్రోన్ల దాడికి పాల్పడిందని భారత ప్రభుత్వం వెల్లడించింది. జమ్ముకశ్మీర్, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాల్లోని సుమారు 36 ప్రాంతాలపై 300 నుంచి 400 డ్రోన్లను ప్రయోగించిందని భారత సైన్యం తెలిపింది. ఈ దాడుల వెనుక భారత గగనతల రక్షణ వ్యవస్థలను పరీక్షించడం, నిఘా సమాచారాన్ని సేకరించడమే పాక్ ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొంది.'ఆపరేషన్ సిందూర్'కు సంబంధించిన వివరాలను వెల్లడించేందుకు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ, కల్నల్ సోఫియా ఖురేషీ, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్‌లు ఈ సంచలన విషయాలను తెలిపారు.

గురువారం రాత్రి పాకిస్థాన్ కవ్వింపు చర్యలకు దిగి, నియంత్రణ రేఖ వెంబడి ఉల్లంఘనలకు పాల్పడుతూ భారత సైనిక స్థావరాలే లక్ష్యంగా దాడులు ప్రారంభించిందని వారు వివరించారు. పాక్ వైపు నుంచి వచ్చిన అనేక డ్రోన్లను భారత బలగాలు కూల్చివేశాయని, ఈ ఘటనల్లో పలువురు గాయపడ్డారని వారు పేర్కొన్నారు. పంజాబ్ సరిహద్దుల్లో పూర్తి అప్రమత్తత కొనసాగుతోందని, పాక్ దాడులను భారత వాయుసేన సమర్థంగా అడ్డుకుందని తెలిపారు. దాడుల కోసం టర్కీకి చెందిన 'ఆసిస్‌గార్డ్ సోంగర్' రకం డ్రోన్లను పాకిస్థాన్ ఉపయోగించినట్లు ప్రాథమిక సమాచారం ద్వారా తెలిసిందన్నారు.ఈ దాడుల సందర్భంగా పాకిస్థాన్ తన పౌర విమానాలను రక్షణ కవచాలుగా వాడుకుందని భారత రక్షణ శాఖ ప్రతినిధులు తీవ్ర ఆరోపణలు చేశారు. పాకిస్థాన్ డ్రోన్, క్షిపణి దాడులు ప్రారంభించినప్పటికీ, కరాచీ, లాహోర్ మధ్య పౌర విమాన సర్వీసులను నిలిపివేయలేదని వారు తెలిపారు. తమ దాడులకు భారత్ నుంచి ప్రతిస్పందన వస్తుందని తెలిసి కూడా, పౌర విమానాలను అడ్డుపెట్టుకోవడం ద్వారా పాకిస్థాన్ అత్యంత బాధ్యతారహితంగా వ్యవహరించిందని అన్నారు.ఇది భారత్-పాక్ అంతర్జాతీయ సరిహద్దు సమీపంలో ప్రయాణించే విమానాలతో పాటు, పాకిస్థాన్‌లోని పౌర విమానాలకు కూడా సురక్షితం కాదని ఆందోళన వ్యక్తం చేశారు. అంతేకాకుండా, పాకిస్థాన్ ప్రార్థనా మందిరాలను కూడా లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తోందని, ప్రపంచాన్ని తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తోందని వారు ఆరోపించారు.

అంతర్జాతీయ విమానయాన నిబంధనలను, ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని భారత వాయుసేన పూర్తి సంయమనంతో వ్యవహరించిందని కల్నల్ సోఫియా ఖురేషీ, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్‌లు స్పష్టం చేశారు. పాకిస్థాన్ చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇలాంటి కవ్వింపు చర్యలను భారత్ ఉపేక్షించబోదని వారు హెచ్చరించారు

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
శనివారం 10 మే 2025

# ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించండి

**-మే 12వ తేది నుండి మే 20వ తేది వరకు సప్లిమెంటరీ పరీక్షలు.**
**-మొదటి సంవత్సరం సప్లిమెంటరీ పరీక్షలు వ్రాయనున్న 10,779 మంది విద్యార్థులు.**
**-ద్వితీయ సంవత్సర సప్లిమెంటరీ పరీక్షలకు హాజరు కానున్న 3325 మంది విద్యార్థులు.**
**-42 పరీక్షా కేంద్రాల్లో పరీక్షల నిర్వహణ.**
**-జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల, మే, 09:** ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ సంవత్సర సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని డిఆర్ఓ ఛాంబర్ లో ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ సంవత్సర సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణపై డిఆర్ఓ సమావేశం నిర్వహించారు. సమావేశంలో డిఐఓ సునీత, డిఈసి మెంబెర్స్ రామన్, కృష్ణయ్య, ప్రభాకర్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్ మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ సంవత్సర సప్లిమెంటరీ పరీక్షలు ఈ నెల 12వ తేది నుంచి 20వ తేది వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉ.9.గం.ల నుండి మ.12.గం.ల వరకు మొదటి సంవత్సర పరీక్షలు, మ.2:30.గం.ల నుండి సా.5:30 గం.లకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మొదటి సంవత్సరంకు సంబంధించి జనరల్ విభాగంలో 10,192 మంది, వొకేషనల్ 587 మొత్తంగా 10,779 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరానికి సంబంధించి జనరల్ విభాగంలో 2,959 మంది, వొకేషనల్ 366 మొత్తంగా 3325 విద్యార్థులు పరీక్షలకు హాజరు కావడం జరుగుతుందన్నారు. సప్లిమెంటరీ పరీక్షలను 42 పరీక్షా కేంద్రాల్లో (ప్రభుత్వ జూనియర్ కళాశాల-19, ఏపి మోడల్ స్కూల్స్-2, ప్రైవేటు అన్ఎయిడెడ్ జూనియర్ కళాశాలు-19) నిర్వహించడం జరుగుతుందన్నారు. అందుకు వైద్యశాఖ అధికారులు ప్రతి పరీక్షా కేంద్రం వద్ద ఆశా, ఎఎన్ఎంలతో మెడికల్ కిట్స్ ఏర్పాటు చేయాలని వైద్య సిబ్బందిని డిఆర్ఓ ఆదేశించారు. పరీక్షా సమయంలో నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చూడాలన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి పరీక్షా కేంద్రాలకు వచ్చే విద్యార్థులకు ఇబ్బంది లేకుండా బస్సులను నడపాలని ఆర్టీసీ అధికారులను డిఆర్ఓ ఆదేశించారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లోని జిరాక్స్ సెంటర్స్ మూసి ఉంచేలా చూడాలన్నారు. అదే విధంగా పరీక్షా కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను డిఆర్ఓ ఆదేశించారు. సున్నిత/సమస్యాత్మక పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షా పూర్తి అయిన తర్వాత పరీక్షా పత్రాలను ఎప్పటికపుడు పంపేలా చర్యలు తీసుకోవాలన్నారు.

# విశ్వశక్తి అంతా రామనామంలో ఇమిడి ఉంది.

**-శ్రీశ్రీశ్రీ రామ్మోహన్ స్వామి. -ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు.**



**ఆంధ్ర ప్రగతి కర్నూలు మే 09:** విశ్వశక్తి అంతా రామనామంలో ఇమిడి ఉందని, అటువంటి రామనామంతో సమస్త జీవులు తరిస్తాయని విష్ణుకంటి క్షేత్రం పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ రామ్మోహన్ స్వామి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాల సందర్భంగా శుక్రవారం గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ స్వామి భక్తులకు అనుగ్రహ భాషణం చేశారు. మూడు రోజుల పాటు కె.సిద్దారెడ్డి చేసిన ధార్మిక ప్రవచనాలు భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి,రాజుకులాయి , రాంప్రసాద్, అర్చకులు ముఖేష్ శాస్త్రి, మనోజ్ కుమార్, కృష్ణ బాబు, రాముడు, నాగేంద్ర, పుల్లప్ప, వివిధ గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# దుమ్ము ధూళితో ప్రజల అవస్థలు



**ఆంధ్ర ప్రగతి మహానంది మే 09:** మహానంది మండలం గాజులపల్లె గ్రామ పరిధిలోని మెట్ట యందు దుమ్ము ధూళితో ప్రజలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. గాజులపల్లె- నంద్యాల జాతీయ రహదారిలోని మెట్టయందు గుంతల రోడ్డుకు మరమ్మత్తుల కోసం చిప్స్ తో కలిగిన దస్టును రోడ్డుమీద చదును చేశారు. దీంతో రాకపోకలు సాగించే వాహనాల వెంబడి లేచిన దుమ్ము ధూళి షాపుల్లో, ప్రజల మీద పడి అవస్థలు పడుతున్నామన్నారు. అధికారులు స్పందించాలని కోరుతున్నారు.

# మాదకద్రవ్యాల నియంత్రణపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించండి

**-మత్తు పదార్థాల నియంత్రణకు చర్యలు చేపట్టండి. -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**






**ఆంధ్ర ప్రగతి నంద్యాల, మే 09:** భారత ప్రభుత్వం మాదకద్రవ్యాల నియంత్రణకు నషా ముక్త్ భారత్ అభియాన్ అనే కార్యక్రమం ప్రవేశపెట్టిందని ఈ మేరకు మాదకద్రవ్యాలకు యువత, విద్యార్థులు బానిస కాకుండా సంపూర్ణ అవగాహన కల్పించేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించి ప్రభుత్వానికి సమర్పించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నషా ముక్త్ భారత్ అభియాన్ వార్షిక కార్యాచరణ ప్రణాళిక 2024-25 పై సమావేశం నిర్వహించారు. సమావేశంలో విభిన్న ప్రతిభావంతుల శాఖ సహాయ సంచాలకులు రయిజ్ ఫాతిమా, ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ రవికుమార్, డిఈఓ జనార్ధన్ రెడ్డి, డిఐఓ సునీత, ఐసిడిఎస్ పిడి లీలావతి, జువైనల్ హోం సూపరింటెండెంట్ హుస్సేన్ భాష తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ దేశంలో మత్తు పదార్థాల నివారణకు భారత ప్రభుత్వం నషా ముక్త్ భారత్ అభియాన్ అనే కార్యక్రమాన్ని 2020లో ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఈ మేరకు మాదకద్రవ్యాల నివారణకు సంబంధిత అధికారుల నుండి నివేదికలు సేకరించి పకడ్బందీ ప్రణాళిక రూపొందించి ప్రభుత్వానికి సమర్పించాలన్నారు. అదే విధంగా పాఠశాల, కళాశాలలు, విద్యాసంస్థల్లో మాదకద్రవ్యాల వ్యసనాలకు బానిసైతే కలిగే దుష్ప్రభావాలపై వీడియోలు ప్రదర్శించి విద్యార్థులకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జన సమూహ ముఖ్య కూడలి ప్రాంతాలలో హోర్డింగులు ఏర్పాటుతో పాటు, వాల్ పోస్టర్లు ప్రదర్శించాలన్నారు. కళాజాత బృందాల ద్వారా మత్తు పదార్థాల నియంత్రణకు అవగాహన కల్పించాలన్నారు. మాదకద్రవ్యాల నియంత్రణ కరపత్రాలు కళాశాలలోని ఆడిటోరియం, క్యాంటీన్, లైబ్రరీలలో ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్వచ్ఛంద సంస్థలు, స్వయం సహాయక బృందాలను భాగస్వామ్యం చేసి మత్తు పదార్థాల నియంత్రణపై అవగాహన కల్పించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. మాదకద్రవ్యాల నివారణ కోసం జూన్ 1వ తేది నుండి జూన్ 26వ తేది వరకు సంబంధిత అధికారులు బృందాలుగా వెళ్లి నిర్దేశించిన కార్యక్రమాలను చేపట్టి అవగాహన తీసుకురావాలన్నారు. మత్తు పదార్థాల నియంత్రణపై విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకుగాను వ్యాసరచన పోటీలు, వక్తృత్వ పోటీలను నిర్వహించాలని డీఈఓ ను కలెక్టర్ ఆదేశించారు. బలహీన వర్గాల కాలనీల్లో తల్లిదండ్రులు మద్యం సేవిస్తే పిల్లలపై కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించాలన్నారు. ఏ మత్తు పదార్థం సేవిస్తే ఎలాంటి దుష్ప్రభావాలు, అనారోగ్యాలు కలుగుతాయో అన్న అంశాలపై అవగాహన తీసుకురావాలన్నారు.అనంతరం నషా ముక్త్ భారత్ అభియాన్ వార్షిక కార్యాచరణ ప్రణాళిక 2024-25లో చేర్చాల్సిన అంశాలపై డిఈఓ, ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్, ఐసిడిఎస్ పిడి, జువైనల్ హోం సూపరింటెండెంట్, డిఆర్డిఎ కోఆర్డినేటర్, డిఐఓ, మెప్మా, వైద్య సిబ్బంది జిల్లా కలెక్టర్ కు వివరించారు.

# జవాన్ వీరమరణం పొందడం బాధాకరం.

**-మంత్రి ఎన్ఎండి ఫరూక్.**




**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 09:** పాకిస్తాన్తో జరుగుతున్న యుద్ధంలో మురళి నాయక్ వీరమరణం పొందడం బాధాకరమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఒక ప్రకటన విడుదల చేస్తూ శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్ల మండలం పుట్ట గుండ్లపల్లి తాండకు చెందిన మురళి నాయక్ దేశం కోసం వీరుని మరణం పొందడం మనసు కల చివేసింది అన్నారు. పాకిస్తాన్ భారత్ మధ్య జరిగిన యుద్ధంలో దేశం కోసం వీరమరణం పొందిన మురళి నాయక్ సత్యసాయి జిల్లా వాసి మురళి నాయక్ వీరమరణం తెలుగు ప్రజలకే గాక దేశ ప్రజలందరికీ స్ఫూర్తి దాయకమన్నారు. యుద్ధంలో మురళి నాయక్ ప్రదర్శించిన ధైర్య సాహసాలకు సెల్యూట్ చేస్తున్నామన్నారు. మురళి నాయక్ పవిత్ర ఆత్మకు వారి కుటుంబానికి కూటమి ప్రభుత్వం తరఫున ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నామన్నారు.

# యుద్ధంలో వీరమరణం పొందిన నాయక్ కు నివాళులు అర్పించిన సిఎం చంద్రబాబు

**-ఏపీ మార్క్ ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసిరెడ్డి నీ ఆప్యాయంగా పలకరించిన ముఖ్యమంత్రి.**





**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 09:** పాకిస్తాన్ యుద్ధంలో జవాన్ వీరమరణం పొందడం బాధాకరమని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.అనంతపురం లో జరిగిన ఒక కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరయ్యారు.ఈ సందర్భంగా శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్ల మండలం పుట్ట గుండ్ల పల్లి తండాకు చెందిన వీర జవాన్ మురళి నాయక్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.పాకిస్తాన్ యుద్ధంలో వీర జవాన్ మురళీ నాయక్ వీర మరణం పొందడం బాధాకరం అన్నారు. మురళీ నాయక్ వీర మరణం తెలుగు ప్రజలకే కాక దేశ ప్రజలకు గర్వకారణం అన్నారు.వీర మరణం పొందిన జవాన్ కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని అన్నారు.అనంతరం కొందరు మార్క్ ఫెడ్ డైరెక్టర్లు ముఖ్యమంత్రిని కలిశారు.నంద్యాలకు చెందిన మార్క్ ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసిరెడ్డి నీ భుజం పై చెయ్యి వేసి ఆప్యాయంగా పలకరించారు.జొన్న రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వ పథకాలు, నంద్యాల రాజకీయం పై చర్చించినట్టు సమాచారం.టీజీ వెంకటేష్,కే ఈ ప్రభాకర్,సోమిశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పాణ్యం లో గవర్నమెంట్ స్కూల్ అభివృద్ధి చందకూడదా?



**ఆంధ్ర ప్రగతి పాణ్యం మే 09:** విద్య వ్యవస్థ కు తూట్లు పొడుస్తున్నట్లు ప్రయివేట్ స్కూల్ యాజమాన్యం. అనుమతి లేని పెద్ద పెద్ద ప్రయివేట్ స్కూల్ ప్లేక్సీల్, బోర్డ్స్ ఎక్కడ పడితే అక్కడ ఏర్పాటు చేస్తుంటే అధికారులు ఏమి చేస్తున్నారు? పాణ్యం మండలం పాణ్యం గ్రామలో చెరువు కట్ట ఆ నుకోని సుమారు 40 అడుగుల ఎత్తు 30 అడుగుల వెడల్పు, 6 అడుగుల లోతుతో బోర్డ్స్ ఏర్పాటు చేసారు. పంచాయతీ అధికారిని ఎన్ ఎస్ యు ఐ నంద్యాల జిల్లా కార్యదర్శి బత్తిని ప్రతాప్ అధికారిని ప్రశ్న చగా నాకు ఏమి తెలియదు వారు ఎ లాంటి అనుమతులు తీసుకోలేదు అన్నారు ప్రయివేట్ స్కూల్ లకు గవర్నమెంట్ అధికారులే చూసి చూడనట్టు వ్యవహరించడం చాలా దారుణం.ఎందుకంటేపాణ్యం మండలం లో గవర్నమెంట్ స్కూల్ లలో సుమారు 30 మంది విద్యార్థులు పదవతరగతి లో 500 ల మార్కుల కు పైగా సాధించి జిల్లాలో 3 స్థానం గా పేరు పొందినది. పాణ్యం లో ప్రధానమైన అతి పెద్ద చెరువు, చెరువుకు ఆనుకొని అక్కడ శాంతి ని కేతన్ స్కూల్ ,వారు పెద్ద పెద్ద బోర్డ్స్ వేయడం వలన బోర్డు లోపల గుంతలు తీసి, బోర్డు వేయడం వలన చెరువు లోని నీరు లీకు అయి నీరు బయటికి వచ్చి చెరువు చుట్టూ ఉన్న ఇళ్లలోకి వెళ్లే అవకాశం ఉన్నది కావున తక్షణమే ఈ బోర్డ్స్ ను వెంటనే అక్కడినుండి తొలగించలని గ్రామ పంచాయతీ, ఏవోర్డ్,మండలం విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి అక్కడ ఉన్న బోర్డు తొలగించాలని కోరుతున్నాం ఇప్పటికే గ్రామపంచాయతీ అధికారికి వారం రోజులనుండి చెపుతున్నాం . ఇదుగో ఈ రోజు రేపు అని కాలయాపన చేస్తున్నాడు కావున కలెక్టర్ దృష్టి కి తీసుకొని వెళ్లి ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో మేము దగ్గరుండి బోర్డ్స్ తొలగిస్తామని స్థానిక అధికారులని కోరుతున్నాం.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
శనివారం 10 మే 2025

# దహన సంస్కారాలకు జనసేన నాయకుడు ఆర్థిక సహాయం.



**ఆంధ్ర ప్రగతి మహానంది మే 09:** మహానంది మండలం బుక్కాపురం మజరా పుట్టుపల్లె గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన ఇటిక్యాల శివుడు అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం మండల జనసేన పార్టీ అధ్యక్షుడు మారెడ్డి రామయ్య మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి, దహన సంస్కారాలకు రూ. 3వేలు అర్థిక సహాయంగా అందజేశారు.

# జవాన్ వీరమరణం పొందడం బాధాకరం .

**మురళి నాయక్ కుటుంబానికి ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం అండగా ఉంటుంది.**

**-ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర యువజన వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.కె.బాలనాయక్.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 09:**
పాకిస్తాన్లో జరుగుతున్న యుద్ధంలో మురళి నాయక్ వీరమరణం పొందడం బాధాకరమని అని బాలు నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు సత్య సాయి జిల్లా గోరంట్ల మండలం పుట్ట గుండపల్లి తండా కు చెందిన మురళి నాయక్ దేశం కోసం వీరిని మరణం పొందడం మనసుకు చాలా బాధేసింది అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు పాకిస్తాన్ భారత్ మధ్య జరిగిన యుద్ధంలో మురళి నాయక్ ప్రదర్శించిన ధైర్యసహసాలకు యావత్ భారతదేశం తనకు సెల్యూట్ చేస్తుందన్నారు మురళి నాయక్ కుటుంబానికి అండగా ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ఉంటుందని మురళి నాయక్ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆ భగవంతుని కోరుకుంటున్నామన్నారు.

# చెడిపోయిన కోడిగుడ్లను ఎలా తెలుసుకోవాలి-అవగాహన.

**-ప్రభుత్వ పాఠశాలలుఎస్సీ ఎస్టీ బీసీ హాస్టల్ గురుకుల హాస్టల్లో అంగన్వాడీ కేంద్రాలలోకాలం చెల్లిన కోడిగుడ్లను పంపిణీ చేస్తున్నారు.**



**ఆంధ్ర ప్రగతి డోన్ మే 09:**
నంద్యాల జిల్లా ప్రభుత్వ విజిలెన్స్ కమిటీ మెంబర్ ఏఈ నాగరాజ్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం రోజు కోడిగుడ్ల నాణ్యత పై ఎలా తెలుసుకోవాలి అనే అంశంపై స్థానిక అంబేద్కర్ విగ్రహ ఆవరణలో వినియోగదారులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగినది. ఆ సదస్సులో మాట్లాడుతూ కోడిగుడ్లను నీళ్లలో వేసినప్పుడు అవి చేయకుండా కిందనే ఉంటే మంచి గుడ్లని అవి నీటిపై తేలియాడితే కాలం చెల్లిన కోడిగుడ్లుగా పరిగణించాలని కోడిగుడ్లు తినడం వలన వాంతులు విరోచనాలు ఫుడ్ పాయిజన్ అవుతుంది చదువుతున్న విద్యార్థులు చిన్న పిల్లల తల్లులు పసిపిల్లలు వాటిని తిని అనారోగ్యానికి గురై చనిపోవుతారు.ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ హాస్టల్స్ జిల్లా ఉన్నతాధికారులు సరైన పర్యవేక్షణ లేదు ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వ ఉపాధ్యాయులు విద్యా కమిటీ చైర్మన్లు వాటిని పరిరక్షించాలి. జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ జిల్లా ఫుడ్ కంట్రోలర్ తదితర అధికారుల పర్యవేక్షణ లేనందువలన కాలం చెల్లిన కోడిగుడ్లను విద్యార్థులకు గర్భిణీ స్త్రీలకు చిన్న పిల్లలకు సరఫరా చేస్తున్నారు ఎస్సీ ఎస్టీ బీసీ హాస్టల్స్ జిల్లా ఉన్నతాధికారులు ఫోన్ కూడా లిఫ్ట్ చేయడం



లేదు కావున వెంటనే జిల్లా జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారులను హాస్టల్స్ మరియు ప్రభుత్వ పాఠశాలలో గురుకుల పాఠశాలలో రెసిడెన్షియల్ పాఠశాలలో అంగన్వాడీ కేంద్రాలపై దాడులు జరిపించి కాలం చెల్లిన కొడుకులను తీసివేసి నాణ్యతవైన కోడిగుడ్లను వినియోగదారులకు అందించాలని కొనసాగకపోతే సంబంధిత ప్రభుత్వాధికారులపై హైకోర్టు నందు ప్రజా వాయిద్యాల కింద ఫిర్యాదు చేస్తామని తెలియజేశారు. ఎవరైనా ఫిర్యాదులు చేయాలనుకుంటే సెల్ఫోన్ ద్వారా 8520852058కి తెలియజేసి మరి కొంతమందిని అనారోగ్యానికి గురి కాకుండా రక్షిస్తారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాల్వ ఓం నారాయణ ఊటకొండ చిన్న మద్దయ్యతదితరులు పాల్గొన్నారు.

# ఏపీ భవన్‌లో కంట్రోల్ రూమ్




న్యూఢిల్లీ, మే 9ఆంధ్ర ప్రగతి:
భారత్, పాకిస్థాన్ మధ్య యుద్ధ వాతావరణం నేపథ్యంలో రాష్ట్రప్రభుత్వం ఢిల్లీలోని ఏపీ భవన్‌లో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసింది. పాక్‌తో సరిహద్దు గల రాష్ట్రాలలో నివాసం ఉంటున్న, అక్కడ చిక్కుకున్న ఏపీ ప్రజల సౌకర్యార్థం ఈ ఏర్పాటు చేసింది. 24 గంటలూ పనిచేసే ఈ కంట్రోల్ రూమ్ నుంచి కావాల్సిన సమాచారం, సహాయం కోసం 011-23387089, 9871999430, 9871999053 నంబర్లతో పాటు, అదనపు సమాచారం కోసం డిప్యూటీ కమిషనర్ ఎంవీఎస్ రామారావు (9871990081), లైజన్ ఆఫీసర్ సురేశ్‌బాబు (9818395787)ను సంప్రదించవచ్చని ఏపీ భవన్ రెసిడెంట్ కమిషనర్ లవ్ అగర్వాల్ సూచించారు.

# వీరమరణం పొందిన జవాన్ మురళి నాయక్ ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో ఘన నివాళి.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 09:** పాకిస్తాన్ ఉగ్రవాదుల పిరికిపందల దాడిలో అమరుడైన ఆంధ్రప్రదేశ్ గిరిజన బిడ్డ మురళీ నాయక్ చిత్రపటానికి పూలు వేసి కొవ్వుతులతో ఘనంగా నివాళులర్పించిన మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ -ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు బాయికాటి బెనర్జీ మాదిగ మరియు బీఎంఎస్ రాజు లు అన్నారు. ఇటు రాష్ట్రంలో అటు కేంద్రంలో యుద్ధ వాతావరణం నెలకొన్న నేపథ్యంలో ముందుండి పోరాడుతున్న నారీమణులకు మద్దతుగా నిలబడి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే ఈ భద్రతా బలగాలకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చి ముందుకు నడుపుతున్న కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు.

ఇటీవల కాశ్మీర్ లో జరిగిన ముష్కరుల దాడుల్లో భరతమాత బిడ్డల సింధూరాన్ని తుడిచిన నరరూప రాక్షసుల రక్తంతో భరతమాతకు సింధూరాన్ని పూసే విధంగా జరిగిన ఆపరేషన్ సింధూరకు భారత సైన్యం మహిళా నాయకత్వంతో ముందు వరుసలో ఉన్న భారత రక్షణా దళం అధికారి కన్నల్ల్ సోఫియా ఖురేషిమరియు, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ లాంటి మహిళ అధికారులు దేశ ఆడబిడ్డల సింధూరానికి సమాధానం ఇస్తూ సాహసోపేతంగా వ్యవహరిస్తున్న తరుణంలో ఇటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏ ఆడబిడ్డ నుదుట సుందరం కోల్పోకుండా రక్షణ కల్పిస్తున్న మహిళా నారీమణి గౌరవ హెూం మంత్రి వంగలపూడి అనిత కి, అలాగే ఇటు నంద్యాల డివిజన్ పరిధిలో మార్క్ డ్రిల్ పేరు మీద యుద్ధం వస్తే ఎలాంటి చర్యలు రక్షణ చర్యలు చేపట్టాలో నిత్యం ప్రజలకు తెలియజేస్తున్న నంద్యాల డివిజనల్ అడిషనల్ ఎస్పీ శ్రీ మంద జావలి ఆల్ఫ్రేడ్ కి ఇతర మహిళా అధికారంలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ అలాగే వారికి భారత దేశ ప్రజానీకం మొత్తం అండగా నిలబడాలని ఈ సందర్భంగా కోరడం జరిగింది. కూటమి ప్రభుత్వం రక్షణ వ్యవస్థకు స్వేచ్ఛనిచ్చి వారు ముందుకు నడిపేలా చర్యలు తీసుకుంటున్న సందర్భంగా ఇటు ప్రధానమంత్రి నరేంద్ర మోడీని మొదలుకుంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు కూటమిలో భాగమైన మాన్యశ్రీ మందకృష్ణ మాది మరియు నంద్యాల న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ కి ,ముఖ్యంగా మహిళా నారీమణులైన హెూం మంత్రి ఇతర మహిళా అధికారులను ప్రత్యేకంగా అభినందిస్తూ ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా పూలాభిషేకం చేయడం జరిగింది. మహిళల పసుపు కుంకుమ కోల్పోయిన బాధ ఎలా ఉంటుందో అది మహిళలకు మాత్రమే బాగా అర్థమవుతుందని దానికి సమాధానం ఇచ్చేందుకు ఈ నారీ నాయకత్వాన్ని ముందుకు నడుపుతున్న కూటమి ప్రభుత్వానికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు. వీరు యుద్ధము ఏ క్షణ వచ్చినా సిద్ధంగా ఉంటూ ముందు వరుసలో ఉన్న నారీమణులతో పాటుగా భారత సైన్యానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతూ దేశ మొత్తం వారికి అండగా నిలబడాలని కోరడం జరిగింది. వారికోసం ఎటువంటి త్యాగాలకైనా భారత ఆర్మీ తీసుకుంటున్న నిర్ణయాలకు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని నిర్ణయాలకు ప్రజలందరూ కుల మత పార్టీ వర్గ భేదాలకు అతీతంగా అందరూ అండగా నిలబడాలని ఇది ప్రతి ఒక్కరి బాధ్యతని ఈ సందర్భంగా గుర్తు చేయడం జరిగింది. ఒకవైపు భారతదేశం మీద ఉన్న విపత్కర పరిస్థితుల్లో మన బిడ్డలు ప్రాణాలు కోల్పోతున్న కూడా శత్రు సైన్యానికి వెన్ను చూపకుండా కృషి చేస్తూ, ఎక్కడికక్కడ పాకిస్తాన్ దాడులను తిప్పికొడుతున్న మన సైన్యానికి భారతదేశ ప్రజలు ఎంతో రుణపడి ఉండాలని ఈ సందర్భంగా తెలిపారు. అలాగే ఈ యుద్ధంలో కొంతమంది జవాన్లతో పాటు భారత బిడ్డలు ప్రాణాలు కోల్పోవడం బాధగా ఉందని కూడా ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. మనం ఎంతలో బాధలో ఉన్నా ఇంకా కసిగా మన సైన్యం ఫాక్ పిరికిపంద దాడులను తిప్పి కొడుతున్న సందర్భం చూస్తుంటే, వీరులంటే వెన్ను చూపేవారు కాదని, అది భారత రక్తంలోనే లేదని, అనిపించే విధంగా ఈరోజు సైన్యం ముందుకు కదులుతుందని దానికిమరియు నడిపిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు పూర్తి స్వేచ్ఛనిచ్చిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి మరొకసారి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తూ, పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాన్ని నంద్యాల సాయిబాబా నగర్ సెంటర్లో క్రిస్టియన్ నర్సింగ్ స్కూల్ విద్యార్థులతో మరియు యాజమాన్యం బి ఎం ఎస్ రాజు తో కలిసి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా క్రిస్టియన్ నర్సింగ్ స్కూల్ యాజమాన్యం బిఎంఎస్ రాజు గారు మాట్లాడుతూ, దేశ రక్షణ చెర్యలు మహిళలు ముందు వరుసలో ఉండడం అనేది ఎంతో గర్వంగా ఉందని తెలపడం జరిగింది. అలాగే నర్సింగ్ విద్యార్థులు మాట్లాడుతూ మహిళలు ఎవరికి తీసుకోకుండా రక్షణ చర్యలో పాల్గొనడం మాక్కూడా గర్వంగా ఉందని ఈ సందర్భంగా మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు బాయకాటి బెనర్జీ మాదిగ, క్రిస్టియన్ నర్సింగ్ కళాశాల యాజమాన్యం రాజు, ఎమ్మార్పీఎస్ నంద్యాల టౌన్ నాయకులు కొమ్ము చంటి మాది, పెద్ద ఎత్తున విద్యార్థినులు పాల్గొనడం జరిగింది.

# ప్రొఫెసర్ ఎన్ టి కే నాయక్ ను తక్షణమే విధుల నుండి తొలగించాలి.

**ఆంధ్ర ప్రగతి కర్నూలు మే 09:**
రాయలసీమ విద్యాలయంలో పనిచేస్తున్నటువంటి ప్రొఫెసర్ రెక్టారు ఎన్టికె నాయక్ ను తక్షణమే విధుల నుండి తొలగించాలని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి-కుల- ప్రజా-మహిళా సంఘాల ఐక్య వేదిక నాయకులు శేషఫణి, పట్నం రాజేశ్వరి, నక్కలమిట్ట శ్రీనివాసులు, ఖధీరుల్లా, సీమకృష్ణ, వెంపెంట రాంబాబు,భరత్ కుమార్ ఆచారి,నంది విజయలక్ష్మీ , పెరుగు శివకృష్ణ, కరుణాకర్, నాగభూషణం లు డిమాండ్ చేస్తూ వైస్ ఛాన్సలర్ డాక్టరు వెంకట బసవరావు మరియు రిజిస్ట్రార్ విజయకుమార్ నాయుడు లకు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయలసీమ విశ్వవిద్యాలయం విద్యాలయ కేంద్రంగా కాకుండా అక్రమార్కులకు అవినీతిపరులకు అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రంగా మారడం బాధాకరం అని వారు తెలిపారు. రాయలసీమ ప్రాంతానికి తలమానికంగా నిలిచిన రాయలసీమ విశ్వవిద్యాలయం అభివృద్ధికి నోచుకోక పోవడం శోచనీయమని వారు అన్నారు. రాయలసీమ విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ గా, ఇంఛార్జి వైస్ ఛాన్సలర్ గా పనిచేసి ప్రస్తుతం రెక్టారుగా పనిచేస్తున్న ఎంపికే నాయక్ అవినీతి అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.



రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించకుండా, రోస్టర్ అమలు చేయకుండా ఇష్టం వచ్చినట్లు ఉద్యోగాల భర్తీ చేసుకుని తనకంటూ ఒక కోటరీ ఏర్పాటు చేసుకుని నియంతలా యూనివర్సిటీలో చలామణీ అవుతున్నాడని వారు తెలిపారు. ప్రశ్నించిన వారిపై దాడులు చేయిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తు తనకు తిరుగు లేకుండా చేసుకున్నాడని వారు అన్నారు. ప్రొఫెసర్ ఎన్ టి కే నాయక్ పై సి బి సి ఐ డి వారు మరియు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ వారు విచారణ జరిపి అవినీతికి పాల్పడినది వాస్తవమని ఉన్నత విద్యా మండలి వారికి నివేదిక అందజేస్తూ చర్యలకు సిఫారసు చేశారు. ఉన్నత విద్యా మండలి వారు నాయక్ అవినీతిపై ప్రభుత్వానికి నివేదిక ఇవ్వగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నాయక్ పై క్రిమినల్ చర్యలు చేపట్టాలని అడిషనల్ జాయింట్ డైరెక్టర్ ఆఫ్ పోలీసు వారికి ఎండార్స్మెంట్ పంపించడం జరిగింది అని వారు తెలిపారు. అయితే గత ప్రభుత్వ అండతో ఏంటి కే నాయక్ అన్నీ తొక్కి పెట్టించు కున్నాడు కానీ యూనివర్సిటీ పాలకమండలి ఎన్ టి కే నాయక్ కు రెండు ఇంక్రిమెంట్స్ కట్ చేసి అడ్మినిస్ట్రేషన్ పరంగా, ఆర్థికపరంగా ఏలాంటి అధికారి పదవులు లేకుండా ప్రొఫెసర్ గా (రెక్టారు) మాత్రమే అవకాశం ఇచ్చి శాఖాపరమైన చర్యలు తీసుకున్నట్లు తీర్మానం చేశారని వారు అన్నారు. ఎన్టికె నాయక్ అవినీతి అంతా ఇంతా కాదు కొన్ని కోట్ల రూపాయలు అవినీతికి పాల్పడ్డారని, యూనివర్సిటీ భూములు సుమారు 150 ఎకరాలు కూడా గత ప్రభుత్వ రాజకీయ నాయకులకు అప్పనంగా కట్టబెట్టారని వారు తెలిపారు. ఎన్ టి కే నాయక్ చేసిన అవినీతి అక్రమాల పై చర్యలు చేపట్టాలని లేని పక్షంలో యూనివర్సిటీ ముందు ప్రజా కుల సంఘాలు పోరాటం చేయాల్సి వస్తుందని వారు తెలుపుతూ రాయలసీమ విశ్వవిద్యాలయం ఉద్యోగులతో కలిసి ఉపకులపతి కి, రిజిస్ట్రార్ కి వినతిపత్రాన్ని అందజేయడం జరిగింది.

# నంద్యాల లో పీజీ సెంటర్ ను ఏర్పాటు చేయండి.

**-యూనివర్సిటీ లో రాజకీయ జోక్యంను వ్యతిరేకంగా పోరాడాలి.**

**ఆంధ్ర ప్రగతి కర్నూలు మే 09:**
రాయలసీమ యూనివర్సిటీ రాయలసీమ యూనివర్సిటీ అభివృద్ధి పై ఎస్ఎఫ్ఐ రాష్ట్ర యూనివర్సిటీల కో-కన్వీనర్ ఎం ఆర్ నాయక్ మరియు కర్నూలు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అబ్దుల్లా, రంగప్పా రాయలసీమ యూనివర్సిటీ వి సి ప్రో" వెంకట బసవరావు ని మర్యాదపూర్వంగా కలిసి యూనివర్సిటీ అభివృద్ధి పై చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర యూనివర్సిటీల కో - కన్వీనర్ మరియు నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం ఆర్ నాయక్ మాట్లాడుతూ 2010లో రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాకు ఒక్క యూనివర్సిటీ ఏర్పాటు జరిగింది అందులోనే బాగంగా కర్నూలు లో రాయలసీమ యూనివర్సిటీ ఏర్పాటు చేశారు ఆర్ యూ తో సమానంగా ఏర్పడా యూనివర్సిటీలని అభివృద్ధి వైపు ప్రయాణిస్తూ ఉంటే ఆర్ యూ మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అనే విధంగా ఉండడంకా అభివృద్ధికి ఆమడ దూరంగా ఉంది,యూనివర్సిటీలో కుల రాజకీయలు, గ్రూప్ రాజకీయలు, బయటనుండి రాజకీయ నాయుకులుల జోక్యం అధికంగా ఉండటం యూనివర్సిటీ గ్రాండ్ కమిషన్ యుజిసి ను ఏమాత్రం లేకచేయకుండా రాజకీయ నాయుకుల ఆగడాల వలన యూనివర్సిటీకి అభివృద్ధి అందరాని ద్రాక్షలగా మారింది,2020లో



వచ్చిన రూస నిధులు నేటికి ఇంకా ఉపయోగించకపోతే కొత్త నిధులు ఎలా మంజూరు అవుతాయి అని, విద్యార్థులకు ఇచ్చే సర్టిఫికెట్లు కాగితం లో కూడా నాణ్యత లేకపోవడం,పరీక్షలు రాష్ట్ర వ్యాప్తంగా పూర్తి అయినా ఆర్ యూ లో మాత్రం ఆలస్యంగా జరపడం, పరీక్ష ఫలితాలు నెలలు తరపడి విడుదల చేయకపోవడం , పరీక్షలు నిర్వహణ లో సరైన ప్రణాళిక లేకపోవడం పరీక్షల విభాగం పరిపాలన లోపం కారణంగా పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థుల విద్య సం" తో విద్యార్థుల జీవితలతో ఆదుకోవడం సరైంది కాదని నంద్యాల జిల్లాలో ఆర్ యూ అనుబంధ డిగ్రీ మరియు బిఈడి కళాశాలలు 50కి పైగా ఉన్నాయి ఆర్ యూ పరిపాలన సరిగ్గా లేక విద్యార్థులలో అసంతృప్తి పెరుగుతుంది, సర్టిఫికెట్ కొరుకు యూనివర్సిటీ అధికారులు పదే పదే విద్యార్థులను తీపుకుంటున్నారు. కావున విద్యార్థులకు ఆర్థిక భారం ఎక్కువ అవుతుంది కావున నంద్యాల లో పీజీ సెంటర్ ఏర్పాటు చేయాలనీ వారు డిమాండ్ చేశారు. ఆర్ యూ అనుబంధ డిగ్రీ మరియు పీజీ,బిఎడ్ కళాశాల ఆర్థిక దోపిడీలను అరికట్టాలని యూనివర్సిటీలో కేవలం రెగ్యులర్ ప్రొఫెసర్లు 5మంది ఉండటం సిగ్గు చేటు అని తక్షణమే ప్రొఫెసర్ పోస్టులు భర్తీకి మరియు యూనివర్సిటీ అభివృద్ధి కి 200కోట్లు నిధులు కొరకు నూతనంగా ఏర్పాటు అవుతున్న ఈ సి కమిటీ కృషి చెయ్యాలని,యూనివర్సిటీలో విద్యార్థులకు అవసరం ఉన్న కోర్స్ లేక ఇతర జిల్లాలకు వెళ్తున్నారు కావున కొత్త కోర్సులను ప్రవేశపెట్టాలని వారు డిమాండ్ చేశారు యూనివర్సిటీ లో రాజకీయ జోక్యంను వ్యతిరేకంగా పోరాడాలి యూనివర్సిటీ స్వయంప్రతిని కాపాడాలని, %ఖుజూ% పీజీ సెట్ ను వ్యతిరేకించాలని వారున్నారు ఈ కార్యక్రమం లో ఆర్ యూ కన్వీనర్ రామకృష్ణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రభ
తెలుగు దినపత్రిక



# భారత్-పాక్ ఉద్రిక్తతల మధ్య అందాల పోటీలు

## భారీగా భద్రతా ఏర్పాట్లు చేసిన తెలంగాణ ప్రభుత్వం

## హైదరాబాద్‌తో పాటు పలు ప్రాంతాల్లో గస్తీ తీవ్రతరం

హైదరాబాద్: మే 9ఆంధ్ర ప్రగతి:



భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో మిస్ వరల్డ్ పోటీలకు భారీగా భద్రతా ఏర్పాట్లు చేశారు. అలాగే నగరంతో పాటు విమానాశ్రయం, పోటీలు నిర్వహించే ప్రాంతాల్లో భద్రతనుకట్టుదిట్టం చేశారు. ఉద్రిక్తతల నేపథ్యంలో పోటీల నిర్వాహక సంస్థ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర ఒత్తిడికి గురవుతున్న వేల రాష్ట్ర ప్రభుత్వం ఆయా దేశాల నుంచి వచ్చిన వారందరి భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది. అయితే, హైదరాబాద్‌లోని వ్యూహాత్మక సంస్థల భద్రత, సామాన్య ప్రజల రక్షణకు అత్యంత ప్రాధాన్యమివ్వాల్సి ఉంటుంది. ఇలాంటి పరిస్థితుల్లో మిస్ వరల్డ్ పోటీలకు మూడు వారాలపాటు- పూర్తిస్థాయి భద్రత పెద్ద సవాల్కానుంది. ఈ నేపథ్యంలో కేంద్రం సూచనల మేరకు నడుచుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. గురువారం నాటి పరిస్థితులను చూసి పాకిస్థాన్‌లో ఉన్న అమెరికా పౌరులు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని ఆ దేశ అధ్యక్షుడు ట్రంప్ సూచించారు. దాంతో మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్ సైతం పోటీలను కొనసాగిస్తే తలెత్తే సమస్యలపై ఆలోచిస్తోందని, అంతర్జాతీయంగా అభిప్రాయాలను సేకరిస్తోందని, రాష్ట్ర ప్రభుత్వంతోనూ ఎప్పటికప్పుడు చర్చిస్తోందని తెలిసింది. మిస్ వరల్డ్ వేడుకలకు 116 దేశాల నుంచి అందాల భామలు రావాల్సి ఉండగా.. గురువారం సాయంత్రానికి 109 మంది వచ్చినట్లు ప్రభుత్వం తెలిపింది. ఇంకా స్పాన్సరర్లు, అంతర్జాతీయ మీడియా రావాల్సి ఉంది. కొందరు పోటీల మధ్యలో చేరుకునేలా ఏర్పాట్లు చేసుకున్నారు. ఇప్పుడు హఠాత్తుగా విమానాల రూట్ల మార్పు, సర్వీసుల రద్దు ప్రభావం సైతం అందాల పోటీలపై ఉంటుందని భావిస్తున్నారు. షెడ్యూల్ ప్రకారం ఈ నెల 10న ప్రారంభ వేడుకల అనంతరం యువతులంతా 12వ తేదీ నుంచి నాగార్జునసాగర్‌లోని బుద్ధవనం, హైదరాబాద్‌లోని చార్మినార్, లాడ్‌బజార్, వరంగల్‌లోని వేయిస్తంభాల గుడి, రామప్ప ఆలయం, యాదగిరిగుట్ట, పోచంపల్లి, మహబూబ్‌నగర్‌లలో పర్యటించేలా ప్రణాళిక రూపొందించారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఈ ప్రాంతాల్లో అందాల భామల పర్యటనకు కట్టుదిట్టమైన భద్రత కల్పించారు. ఇప్పటికే సిఎం రేవంత్ పోలీస్ ఉన్నతాధికారులతో సమీక్షించి ఆదేశాలు ఇచ్చారు.

# యుద్ధం సమస్యకు పరిష్కారం కాదు

## దౌత్యమార్గాల ద్వారానే పరిష్కరించుకోవాలి

## ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డ్

న్యూఢిల్లీ,: మే 9ఆంధ్ర ప్రగతి:ఏ సమస్యకు యుద్ధం పరిష్కారం కాదని, దౌత్య మార్గాల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డ్ ఎఐఎంపిఎల్‌బి శు క్రవారం పేర్కొంది. భారత్-పాక్ సరిహద్దుల్లో పెరుగుతున్న ఉద్రిక్తతపై బోర్డు ఆందోళన వ్యక్తం చేసింది. ఉగ్రవాదం మరియు అమాయక పౌరుల హత్య తీవ్ర ఆందోళన కలిగించే అంశమని పేర్కొంది. ఇస్లామిక్ బోధనలలో, ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన గ్రంథాలలో, మానవ విలువలలో ఉగ్రవాదానికి స్థానం లేదని పేర్కొంది. ఇరు దేశాలు ద్వైపాక్షిక చర్చలు, ఇతర దౌత్య మార్గాల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని స్పష్టం చేసింది. యుద్ధం ఏ సమస్యకు పరిష్కారం కాదన్నది కూడా వాస్తవమని పేర్కొంది. దేశం, ప్రజల రక్షణ మరియు వారి రక్షణ కోసం తీసుకునే ప్రతి చర్యకు ఎఐఎంపిఎల్‌బి మద్దతు ఇస్తుందని ప్రకటించింది. క్లిష్టమైన సమయాల్లో ప్రజలు, రాజకీయ పార్టీలు, సాయుధ దళాలు మరియు ప్రభుత్వం కలిసి రావాలని స్పష్టం చేసినట్లు- బోర్డు పేర్కొంది. భారత్, పాకిస్తాన్‌ల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలపై ఎఐఎంపిఎల్‌బి ఒక తీర్మానాన్ని ఆమోదించింది. గురువారం జరిగిన ఆఫీస్ బేరర్ల ప్రత్యేక ఆన్‌లైన్ సమావేశంలో ఈ తీర్మానాన్ని ఆమోదించినట్లు- తెలిపింది. తమ 'సేవ్ వక్ఫ్ క్యాంపెయిన్'ను యథావిధిగా కొనసాగిస్తామని, అయితే ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా బహిరంగ సమావేశాలు , కార్యక్రమాలను మే 16 వరకు వాయిదా వేస్తున్నట్లు- తెలిపింది.

# 400 డ్రోన్‌లతో పాకిస్థాన్ దాడి...

# పౌర విమానాలను రక్షణ కవచంగా వాడుకుంది

**భారత్‌లోని 36 సరిహద్దు ప్రాంతాలపై పాకిస్థాన్ డ్రోన్ల దాడి**

**300-400 డ్రోన్లతో గురువారం రాత్రి దాడులకు పాల్పడిన పాక్**

**భారత సైనిక స్థావరాలు, ప్రార్థనా మందిరాలే లక్ష్యంగా దాడులు**

**పౌర విమానాలను రక్షణ కవచంగా పాక్ వాడుతోందని భారత్ ఆరోపణ**

మే 9ఆంధ్ర ప్రగతి:

భారత్‌లోని కీలక సరిహద్దు ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని పాకిస్థాన్ గురువారం రాత్రి భారీ స్థాయిలో డ్రోన్ల దాడికి పాల్పడిందని భారత ప్రభుత్వం వెల్లడించింది. జమ్ముకశ్మీర్, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాల్లోని సుమారు 36 ప్రాంతాలపై 300 నుంచి 400 డ్రోన్లను ప్రయోగించిందని భారత సైన్యం తెలిపింది. ఈ దాడుల వెనుక భారత గగనతల రక్షణ వ్యవస్థలను పరీక్షించడం, నిఘా సమాచారాన్ని సేకరించడమే పాక్ ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొంది.'ఆపరేషన్ సిందూర్'కు సంబంధించిన వివరాలను వెల్లడించేందుకు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ, కల్నల్ సోఫియా ఖురేషీ, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్‌లు ఈ సంచలన విషయాలను తెలిపారు. గురువారం రాత్రి పాకిస్థాన్ కవ్వింపు చర్యలకు దిగి, నియంత్రణ రేఖ వెంబడి ఉల్లంఘనలకు పాల్పడుతూ భారత సైనిక స్థావరాలే లక్ష్యంగా దాడులు ప్రారంభించిందని వారు వివరించారు. పాక్ వైపు నుంచి వచ్చిన అనేక డ్రోన్లను భారత బలగాలు కూల్చివేశాయని, ఈ ఘటనల్లో పలువురు గాయపడ్డారని వారు పేర్కొన్నారు. పంజాబ్ సరిహద్దుల్లో పూర్తి అప్రమత్తత కొనసాగుతోందని, పాక్ దాడులను భారత వాయుసేన సమర్థంగా అడ్డుకుందని తెలిపారు. దాడుల కోసం టర్కీకి చెందిన 'ఆసిస్‌గార్డ్ సోంగర్' రకం డ్రోన్లను పాకిస్థాన్





ఉపయోగించినట్లు ప్రాథమిక సమాచారం ద్వారా తెలిసిందన్నారు.

ఈ దాడుల సందర్భంగా పాకిస్థాన్ తన పౌర విమానాలను రక్షణ కవచాలుగా వాడుకుందని భారత రక్షణ శాఖ ప్రతినిధులు తీవ్ర ఆరోపణలు చేశారు. పాకిస్థాన్ డ్రోన్, క్షిపణి దాడులు ప్రారంభించినప్పటికీ, కరాచీ, లాహోర్ మధ్య పౌర విమాన సర్వీసులను నిలిపివేయలేదని వారు తెలిపారు. తమ దాడులకు భారత్ నుంచి ప్రతిస్పందన వస్తుందని తెలిసి కూడా, పౌర విమానాలను అడ్డుపెట్టుకోవడం ద్వారా పాకిస్థాన్ అత్యంత బాధ్యతారహితంగా వ్యవహరించిందని అన్నారు.ఇది భారత్-పాక్ అంతర్జాతీయ సరిహద్దు సమీపంలో ప్రయాణించే విమానాలతో పాటు, పాకిస్థాన్‌లోని పౌర విమానాలకు కూడా సురక్షితం కాదని ఆందోళన వ్యక్తం చేశారు. అంతేకాకుండా, పాకిస్థాన్ ప్రార్థనా మందిరాలను కూడా లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తోందని, ప్రపంచాన్ని తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తోందని వారు ఆరోపించారు.

అంతర్జాతీయ విమానయాన నిబంధనలను, ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని భారత వాయుసేన పూర్తి సంయమనంతో వ్యవహరించిందని కల్నల్ సోఫియా ఖురేషీ, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్‌లు స్పష్టం చేశారు. పాకిస్థాన్ చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇలాంటి కవ్వింపు చర్యలను భారత్ ఉపేక్షించబోదని వారు హెచ్చరించారు

# హైదరాబాద్‌లో సిట్ దాడులు

## ఎపి మద్యం కుంభకోసం కేసు -నిందితుల ఇల్లు సోదా..నోటీసులు

హైదరాబాద్: మే 9ఆంధ్ర ప్రగతి:

ఏపీ మద్యం కుంభకోణం కేసులో సిట్ దూకుడు పెంచింది. ఒకేసారి హైదరాబాద్‌లో మెరుపు దాడులు చేశారు. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మాజీ కార్యదర్శి ధనుంజయ్ రెడ్డి, మాజీ పీఏ కృష్ణమోహన్ రెడ్డి, ఆయన కుమారుడు రోహిత్ రెడ్డి, భారతి సిమెంట్స్ డైరెక్టర్ బాలాజీ గోవిందప్ప ఇళ్లు, కార్యాలయాలపై సిట్ అధికారులు దాడులు చేశారు. హైదరాబాద్‌లో ఈ కేసు నిందితులైన కృష్ణమోహన్ రెడ్డి, ధనుంజయరెడ్డి, బాలాజీ గోవిందప్ప నివాసాలు, కార్యాలయాల కు వెళ్లిన సిట్ అధికారులు అక్కడ నోటీసులు జారీ చేశారు. ఆదివారం ఉదయం 10 గంటలకు విచారణ కోసం విజయవాడలోని సిట్ కార్యాలయానికి రావాలని తెలిపారు. వైకాపా హయాంలో జరిగిన మద్యం కుంభకోణంలో ముడుపుల రూపంలో రూ.3,200 కోట్లు- చేతులు మారినట్లు- సిట్ ప్రాథమిక ఆధారాలు సేకరించింది. ఈ కేసులో ఇప్పటికే అరెరెస్టయిన కీలక నిందితులు రాజ్ కెసిరెడ్డి, సజ్జల శ్రీధర్ రెడ్డితో పాటు- మరికొందరి స్టేట్‌మెంట్ల ఆధారంగానూ సిట్ సమాచారం సేకరించింది. పాలసీ రూపకల్పన, ఏ స్థాయిలో ఏ అధికారిని నియమించాలనే విషయంలో ధనుంజయరెడ్డి కీలక పాత్ర పోషించారని సిట్ చెబుతోంది. మద్యం పాలసీ రూపకల్పన, సరఫరాదారుల నుంచి ముడుపుల





వసూళ్లు, ఆ సొమ్మును డొల్ల కంపెనీలకు మళ్లించడంలో వీరి పాత్ర ఉందని భావిస్తోంది. పర్సంటేజ్‌ల గురించి చర్చించేందుకు ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి మద్యం కంపెనీ యజమానులతో హైదరాబాద్, తాడేపల్లిలో పలుమార్లు సమావేశం అయ్యారని, వసూలు చేసిన సొమ్మును షెల్ కంపెనీల ద్వారా మళ్లించారని సిట్ దర్యాప్తులో ఆధారాలు సేకరించింది. ఆ సొమ్ము అంతిమంగా ఎవరి ఖాతాకు చేరిందనే విషయం దర్యాప్తులో తేలాల్సి

ఉంది. బాలాజీ గోవిందప్ప అందుబాటులో లేకపోవడంతో ఆయన సతీమణికి సిట్ అధికారులు నోటీ-సులు ఇచ్చారు. విచారణకు హాజరు కావాలని నోటీ-సుల్లో సిట్ అధికారులు పేర్కొన్నారు. అలాగే కృష్ణమోహన్ రెడ్డి కూడా ఇంట్లో లేకపోవడంతో ఆయన కుమారుడు రోహిత్ రెడ్డికి సిట్ అధికారులు నోటీసులు జారీ చేశారు. నోటీసులు జారీ చేసి వారి ఇళ్లల్లో సిట్ ప్రత్యేక అధికారులు దాడులు ప్రారంభించారు. ఒకేసారి హైదరాబాద్‌లో ముగ్గురు కీలక నిందితుల ఇళ్లపై సిట్ అధికారులు దాడులు చేశారు.గత వైసీపీ ప్రభుత్వంలో భారీ మద్యం కుంభకోణం వెలుగుచూసింది. కూటమి ప్రభుత్వం ఈ స్కాంలో ఉన్న వ్యక్తులపై దృష్టి సారించింది. ఇందులో భాగంగానే ఈ కేసును సిట్‌కు అప్పగించింది. సిట్ అధికారులు ఈ కేసును ముమ్మరంగా దర్యాప్తు జరుపుతున్నారు. ఇప్పటికే ఈ కేసులో రాజ్ కసిరెడ్డితో పాటు- మరికొంతమందిని అధికారులు అరెస్ట్ చేసి విచారణ చేస్తున్నారు. ఈ విచారణలో కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ క్రమంలోనే సిట్ అధికారులు హైదరాబాద్‌లో సోదాలు జరుపుతున్నారు. మే 11వ తేదీ తమ ఎదుట విచారణకు హాజరు కావాలంటూ సిట్ అధికారులు నోటీసుల్లో పేర్కొన్నారు. . లిక్కర్ స్కాంలో కృష్ణమోహన్ రెడ్డి కీలకంగా ఉన్నారు. విచారణకు హాజరుకాకుండా కృష్ణమోహన్ రెడ్డి తప్పించుకు తిరుగుతున్నారని అధికారులు తెలిపారు. ముందస్తు బెయిల్ కోసం కృష్ణమోహన్ రెడ్డి ప్రయత్నాలు చేస్తున్నారు. కాగా కృష్ణమోహన్ రెడ్డి సుప్రీంకోర్టులో వేసిన ముందస్తు బెయిల్ పిటిషన్ డిస్మిస్ అయింది.

# పేరంటాలు కోరిక తీర్చిన పవన్

## పార్టీ కార్యాలయంలో కలసి భోజనం - చీరతో పాటు లక్ష నగదు బహుకారణ







అమరావతి, మే 9ఆంధ్ర ప్రగతి:పీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మరోసారి తన మంచి మనసు చాటుకున్నారు. తన వీరాభిమాని అయిన 96 ఏళ్ల వృద్ధురాలు పోతుల పేరంటాలుతో కలిసి భోజనం చేశారు. పేరంటాలు కోరిక మేరకు శుక్రవారం జనసేన క్యాంప్ కార్యాలయానికి ఆహ్వానించి.. ఆవిడతో కలిసి పవన్ భోజనం చేశారు. అంతేకాదు చీర, లక్ష రూపాయల నగదును కూడా అందించారు. డిప్యూటీ- సీఎంను కలవడమే కాకూండా.. భోజనం చేయడంతో పేరంటాలు సంతోషానికి అవధుల్లేకుండా పోయాయి. పవన్ కల్యాణ్‌తో పేరంటాలు భోజనం వీడియోస్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. కాకినాడ జిల్లా కొత్తపల్లి మండలం కొత్త ఇసుకపల్లికి చెందిన పోతుల పేరంటాలు.. పవన్ కల్యాణ్, జనసేన పార్టీకి వీరాభిమాని. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో పవన్ కల్యాణ్ పిఠాపురం నుంచి పోటీ తెలిసిందే. పవన్ మీది అభిమానంతో ఆయన విజయం సాధించాలని గ్రామంలోని వేగులమ్మ తల్లికి పేరంటాలు పొర్లు దండాలు పెట్టారు. పవన్ గెలిస్తే అమ్మవారికి గరగ చేయించి సమర్పిస్తానని మొక్కుకున్నారు. పవన్ భారీ మెజారిటో గెలవడంతో.. తనకు వచ్చే పింఛను సొమ్ములో రూ.2,500 చొప్పున పోగు చేసింది. 2025 మే నెలతో రూ.27 వేలు కాగా.. ఆ సొమ్ముతో అమ్మవారికి గరగ చేయించి సోమవారం సమర్పించారు. ఈ సందర్భంగా పవన్‌తో కలిసి భోజనం చేయాలనుందని చెప్పారు. విషయం తెలుకున్న డిప్యూటీ సీఎం ఈరోజు పేరంటాలును క్యాంప్ కార్యాలయానికి ఆహ్వానించారు. ఆమెతో కలసి భోజనం చేయడంతో పాటు, ఆమెను అక్కున చేర్చుకుని తన ప్రేమను చాటారు.

# గురుకులాలపై పెరిగిన నమ్మకం

## వైద్య సాయానికి 5 కోట్లతో నిధి: మంత్రి డోలా

## ప్రవేశ పరీక్ష ఫలితాల విడుదల





అమరావతి, మే 9: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకులాల్లో ప్రవేశాలకు పోటీ పెరిగిందని, వీటిపై ప్రజలకు మరింత నమ్మకం కలుగుతోందని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి అన్నారు. శుక్రవారం తాడేపల్లి ఏపీ ఎస్సీ గురుకుల విద్యాలయ సంస్థ కార్యాలయంలో ప్రవేశ పరీక్ష ఫలితాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యా సంస్థ ఆధ్వర్యంలో 2025-26 విద్యా సంవత్సరానికి 5వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు ఏప్రిల్ 13న ఎంట్రన్స్ నిర్వహించినట్లు తెలిపారు.5వ తరగతిలో 15,020 సీట్లు అందుబాటులో ఉండగా 39,281 మంది దరఖాస్తు చేసుకున్నారని చెప్పారు. ఇంటర్ మొదటి సంవత్సరానికి 13,680 సీట్లు అందుబాటులో ఉంటే 40,792 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ఇకపై ప్రతినెలా కెరీర్ గైడెన్స్‌పై విద్యార్థులకు అవగాహన పెంచేలా ఒక క్లాస్ నిర్వహించనున్నట్టు తెలిపారు. విద్యార్థులకు అత్యవసర పరిస్థితుల్లో వైద్య సదుపాయం, విషమ పరిస్థితుల్లో ఆర్థిక సహాయం సమకూర్చడానికి రూ.5 కోట్లతో నిధి ఏర్పాటు చేశామన్నారు.

# రాష్ట్రంలో పెరిగిన ఎండ తీవ్రత

## నేడు పలు జిల్లాల్లో వడగాడ్పులు వీచే అవకాశం

## కొన్ని జిల్లాలకు వర్ష సూచన



అమరావతి/విశాఖపట్నం, మే 9 వాయవ్య భారతం నుంచి పొడిగాలులు వీస్తుండడంతో కోస్తా, రాయలసీమల్లో ఎండ తీవ్రత పెరిగింది. రాయలసీమ కంటే కోస్తాలో ఉక్కపోత ఎక్కువగా ఉంది. శుక్రవారం కోస్తాలో పగటి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుంచి నాలుగు, రాయలసీమలో రెండు డిగ్రీలు ఎక్కువగా నమోదయ్యాయి. ప్రకాశం జిల్లా దరిమడుగులో 42, తిరుపతి జిల్లా గంగుడుపల్లెలో 41.3, నంద్యాల జిల్లా దొర్నిపాడులో 40.9, శ్రీకాకుళం జిల్లా కొల్లివలసలో 40.7, చిత్తూరు జిల్లా పిపల్లి, నెల్లూరు జిల్లా దగదర్తిలో 40.6 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఎండ తీవ్రతతో వాతావరణ అనిశ్చితి నెలకొనడంతో పలుచోట్ల ఈదురుగాలులు, పిడుగులతో వర్షం కురిసింది.రానున్న 24 గంటల్లో కోస్తా, రాయలసీమల్లో అక్కడక్కడా వర్షాలు పడతాయని, మిగిలిన ప్రాంతాల్లో ఎండ తీవ్రత కొనసాగి ఉక్కపోత ప్రభావం ఉంటుందని వాతావరణ శాఖ తెలిపింది. కాగా.. శనివారం 42-43.5 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని విపత్తు నిర్వహణ సంస్థ తెలిపింది. మన్యం జిల్లా పాలకొండ, తూర్పుగోదావరి జిల్లా గోకవరం, కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలాల్లో తీవ్ర వడగాడ్పులు వీస్తాయని, విజయనగరం, మన్యం, అల్లూరి, కాకినాడ, తూర్పుగోదావరి, జిల్లాల్లోని 23 మండలాల్లో వడగాడ్పుల ప్రభావం ఉంటుందని హెచ్చరించింది. అలాగే అల్లూరి, చిత్తూరు, అన్నమయ్య, శ్రీసత్యసాయి జిల్లాల్లో అక్కడక్కడా పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురుస్తాయని తెలిపింది.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
శనివారం 10 మే 2025

# ఐపీఎల్ నిరవధిక వాయిదా..!

## ఉద్రిక్త పరిస్థితుల్లో బీసీసీఐ కీలక నిర్ణయం



ఐపీఎల్ 18వ సీజన్ నిరవధికంగా వాయిదా వేసినట్లు బీసీసీఐ ప్రకటించింది. భారత్ పాకిస్తాన్ దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితుల్లో ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లు బీసీసీఐ తెలిపింది. ప్లేఆఫ్స్ రేసు రసవత్తరంగా మారుతుంది. ఆటగాళ్ల భద్రత విషయంలో రాజీపడకూడ్దన్న ఉద్దేశ్యంతోనే వాయిదా వేసినట్లు బీసీసీఐ అధికారులు తెలిపారు. ఓ వైపు దేశం యుద్ధం చేస్తుంటే..ఇలాంటి సమయంలో క్రికెట్ మ్యాచులు నిర్వహించడం సరైంది కాదని వెల్లడించింది. ఇప్పటికే పంజాబ్, ఢిల్లీ, మ్యాచ్ భద్రతా కారణాలవల్ల మధ్యలోనే రద్దు చేసిన విషయం తెలిసిందే. నేడు లఖ్ నవూ, ఆర్సీబీ మధ్య లఖ్ నవూలోని ఏకనా స్టేడియంలో మ్యాచ్ జరగాల్సింది. టోర్నీని వాయిదా వేసినప్పటికీ ఎప్పుడు తిరిగి ప్రారంభిస్తారనేది మాత్రం బీసీసీఐ ఇంకా వెల్లడించలేదు. కాగా భారత్ పాక్ మధ్య ఉద్రిక్తత నేపథ్యంలో అందరూ ఊహించినట్లుగానే ఐపీఎల్ నిరవధికంగా వాయిదా పడింది. ధర్మశాలలో ఉన్న పంజాబ్, ఢిల్లీ క్యాపిటల్స్ ఆటగాళ్లను సిబ్బందిని అక్కడి నుంచి ఢిల్లీకి తరలించేందుకు మొదట ప్రత్యేక రైలును ఏర్పాటు చేసింది బీసీసీఐ. వందేభారత్ లో తరలించేందుకు రెడీ అయ్యింది. అయితే తాజా కథనాల ప్రకారం..ఆ రైలు వెళ్లేందుకు రైల్వేశాఖ అనుమతి లేకపోవడంతో పఠాన్ కోట్ మీదుగా వెళ్లాల్సిన నేపథ్యంలో రిస్క్ తీసుకోదలుచుకోలేదని రైల్వే వర్గాలు తెలిపాయి. దీంతో మరో విధంగా ఆటగాళ్లను తరలించేందుకు ఏర్పాట్లు చేస్తోంది బీసీసీఐ . బస్సుల్లోనే ఢిల్లీకి తీసుకెళ్లాలని భావిస్తున్నట్లు సమాచారం.

---

# అరుణ్ జైట్లీ స్టేడియానికి బాంబు బెదిరింపులు



భారత్, పాక్ దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దాయాది దేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొన్న తరుణంలో ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియం బాంబు బెదిరింపులు రావడం కలకలం రేపింది. ఢిల్లీ అండ్ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్కు శుక్రవారం ఉదయం అరుణ్ జైట్లీ స్టేడియాన్ని బాంబులు పెట్టి పేల్చివేస్తామని బెదిరింపు ఈ-మెయిల్ వచ్చింది. దేశ రాజధానిలోని ఈ స్టేడియం ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీకి ఇది హోంగ్రౌండ్. ఐపీఎల్ టోర్నమెంట్‌ను ఒక వారం పాటు నిలిపివేయడానికి ముందు ఉన్న షెడ్యూల్ ప్రకారం.. మే 11న ఢిల్లీ క్యాపిటల్స్, గుజరాత్ టైటాన్స్ జట్ల మధ్య జరగనున్న ఐపీఎల్ 2025 మ్యాచ్ కు ఆతిథ్యం ఇవ్వాల్సి ఉంది.డీడీసీఏ ఉన్నతాధికారి ఒకరు దీనిని ధ్రువీకరించారు. దీని గురించి ఢిల్లీ పోలీసులకు సమాచారం అందించామని ఆయన చెప్పారు. ఉదయం బెదిరింపు మెయిల్ రావడంతో ఢిల్లీ పోలీసులను సంప్రదించామని.. వారు స్టేడియాన్ని తనిఖీ చేశారని కూడా వెల్లడించారు. భారత్ అంతటా పాకిస్థాన్ కు విధేయులైన స్లీపర్ సెల్స్ ఉన్నాయని.. ఆపరేషన్ సిందూర్ కోసం వాటి యాక్టివేట్ చేస్తామని బెదిరింపు ఈ-మెయిల్‌లో ఉంది.ఇదిలా ఉండగా.. ఏప్రిల్ 22న జరిగిన పహల్గామ్ ఉగ్రవాద దాడికి ప్రతిస్పందనగా భారత్ తీసుకున్న సైనిక చర్య తర్వాత జాతీయ భద్రతా సమస్యలను పేర్కొంటూ బీసీసీఐ శుక్రవారం అధికారికంగా ఐపీఎల్‌ను వారం పాటు నిలిపివేసింది. ధర్మశాలలో జరిగిన పంజాబ్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్ మ్యాచ్‌కు వైమానిక దాడి అంతరాయం కలిగించిన ఒక రోజు తర్వాత ఈ నిర్ణయం వచ్చింది. ఐపీఎల్ ఇప్పుడు ఒక వారం పాటు వాయిదా పడింది. పరిస్థితిని బట్టి ఐపీఎల్ కొత్త షెడ్యూల్ ప్రకటించబడుతుంది. సరిహద్దులో ఉద్రిక్తత ఒక వారం కంటే ఎక్కువ కాలం కొనసాగితే.. జూన్ మొదటి వారంలో టీమిండియా ఇంగ్లాండ్ లో పర్యటించాల్సి ఉన్నందున బీసీసీఐ దానిని చాలా కాలం పాటు వాయిదా వేయాల్సి ఉంటుంది. ఆ పరిస్థితి ఏర్పడితే బోర్డు దృష్టి ఆగస్టు-సెప్టెంబర్ విండోపై ఉంటుంది.

# భారత్ దెబ్బకు బిచ్చమెత్తుకుంటోన్న పీసీబీ




భారత్‌తో శత్రుత్వం పెంచుకోవడం ద్వారా పాకిస్తాన్ పెద్ద తప్పు చేసింది. ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద సంఘటన తర్వాత, మే 6, 7 తేదీల్లో రాత్రి పాకిస్తాన్‌లో ఉన్న 9 ఉగ్రవాద స్థావరాలను భారతదేశం ధ్వంసం చేసింది. అప్పటి నుంచి భారత్ వర్సెస్ పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తత పెరిగింది. ఈ ఉద్రిక్తత కారణంగా, మే 8న రావల్పిండిలో జరగాల్సిన పాకిస్తాన్ సూపర్ లీగ్ మ్యాచ్ రద్దు చేశారు. ఇది మాత్రమే కాదు, పాకిస్తాన్ సూపర్ లీగ్‌లో పాల్గొనే విదేశీ ఆటగాళ్లందరూ కూడా భయాందోళనలో ఉన్నారు. టోర్నమెంట్‌లో పాల్గొనే కొంతమంది విదేశీ ఆటగాళ్ళు తమ దేశానికి తిరిగి రావడం గురించి ఫ్రాంచైజీలతో ఇప్పటికే మాట్లాడినట్లు తెలుస్తోంది. ఇటువంటి పరిస్థితిలో, పిఎస్ఎల్ 10వ సీజన్ ఇప్పుడు రద్దు అయ్యే ప్రమాదం ఉంది. ఎందుకంటే పాకిస్తాన్ వైపు నుంచి నిరంతరం డ్రోన్ దాడులు జరుగుతున్నాయి. ఇటువంటి పరిస్థితిలో, భారతదేశం ప్రతీకారం తీర్చుకుంటే, పిఎస్ఎల్ ఈ సీజన్ పూర్తి చేయడం కష్టం. ఎందుకంటే, పాకిస్తాన్‌లోని కొన్ని ప్రధాన స్టేడియాలు భారత సరిహద్దుకు చాలా దగ్గరగా ఉన్నాయి. ఇది జరిగితే పాకిస్తాన్ క్రికెట్ బోర్డు దివాళా తీస్తుంది. ఎందుకంటే, ఈ లీగ్ కారణంగా పాకిస్తాన్ క్రికెట్ బోర్డు నిరంతరం నష్టాలను చవిచూస్తోంది. పాకిస్తాన్ క్రికెట్ బోర్డు మాత్రమే కాదు, 6 జట్ల యజమానులు కూడా భారీ నష్టాలను చవిచూస్తారు. ఆడిట్ నివేదిక ప్రకారం, గత ఐదు సీజన్లలో పిఎస్ఎల్ నుంచి పీసీబీ భారీ నష్టాలను చవిచూస్తోంది . ఫ్రాంచైజీకి ఎక్కువ వాటా ఇవ్వడం వల్ల ఈ నష్టం సంభవించింది. ఆడిట్ నివేదిక ప్రకారం, పిఎస్ఎల్ ఫ్రాంచైజీలకు అధిక వాటాలు ఇవ్వడం వల్ల పాకిస్తాన్ క్రికెట్ బోర్డు రూ.1,637.977 మిలియన్ల నష్టాన్ని చవిచూసింది. పీసీబీ, ఫ్రాంచైజీ మధ్య 10 సంవత్సరాల ఒప్పందం ఉంది. 2025 లో 10 సంవత్సరాలు పూర్తయిన తర్వాత మాత్రమే ఈ ఒప్పందంలో మార్పులు చేయడానికి అనుమతి ఉంటుంది.

# రోహిత్ రిటైర్మెంట్ పై మౌనం వీడిన బీసీసీఐ!



టెస్ట్ క్రికెట్ నుండి రోహిత్ శర్మ ఆకస్మిక పదవీ విరమణపై బీసీసీఐ స్పష్టత ఇచ్చింది. జూన్ 20న ఇంగ్లాండ్‌లో ప్రారంభమయ్యే ఐదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌కు ముందు రోహిత్ తన రిటైర్మెంట్ ప్రకటించగా, ఇది పూర్తిగా అతని వ్యక్తిగత నిర్ణయమేనని బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా వెల్లడించారు. బోర్డు ఎలాంటి ఒత్తిడి లేకుండా ఆటగాళ్లు తమ భవిష్యత్‌ను నిర్ణయించుకునే స్వేచ్ఛను కలిగి ఉన్నారని ఆయన స్పష్టం చేశారు. రోహిత్ టెస్ట్ కెరీర్‌గురించి మాట్లాడుతూనే శుక్లా, అతని సహకారం అపారమైనదని కొనియాడారు. వన్డేలు ఇంకా కొనసాగించనున్న రోహిత్, భారత క్రికెట్‌కు తన అనుభవాన్ని అందించగలడని ఆశాభావం వ్యక్తం చేశారు.రోహిత్ శర్మ తన టెస్ట్ కెరీర్‌లో మిశ్రమ ఫలితాలు సాధించాడు. 67 టెస్టుల్లో అతను కొన్ని అద్భుతమైన ఇన్నింగ్స్‌లు ఆడినా, అవి స్థిరంగా కొనసాగలేకపోయాయి. ముంబై దేశీ క్రికెట్‌లో అద్భుత శతకాలు సాధించిన రోహిత్, అంతర్జాతీయంగా 2007లో అరంగేట్రం చేసినా టెస్ట్ కెప్టెన్‌గా 2013లో మాత్రమే అవకాశం లభించింది. ఆ తర్వాత కూడా టెస్ట్ ఫార్మాట్‌లో తన స్థానం నెమ్మదిగా స్థిరపరిచాడు. దేశీయ మైదానాల్లో రోహిత్ అసాధారణ ఆటతీరు కనబర్చినా, విదేశాల్లో అస్థిరత అతని కెరీర్‌ను వెంటాడింది. విశ్వవ్యాప్తంగా ఉన్న అభిమానులను తన అస్థిర ఆటతీరుతో నిరాశపరిచిన సందర్భాలు కూడా చాలానే ఉన్నాయి. కానీ, అతని సాంకేతిక నైపుణ్యం, శాంతమైన మనస్తత్వం, 'హిట్‌మ్యాన్'గా గెలుచుకున్న గౌరవం అతనిని చరిత్రలో ఒక ప్రత్యేక స్థానంలో నిలబెడతాయి.రోహిత్ రిటైర్మెంట్ తర్వాత, భారత టెస్ట్ కెప్టెన్సీ బాధ్యత ఎవరు తీసుకుంటారన్నది ఇప్పుడు ఆసక్తికరమైన అంశంగా మారింది. జస్ప్రీత్ బుమ్రా, కెఎల్ రాహుల్, శుభ్మాన్ గిల్ వంటి ఆటగాళ్లు కెప్టెన్సీ రేసులో ఉన్నారని తెలుస్తున్నా, ఇది పూర్తిగా సెలక్షన్ కమిటీ పరిధిలోనిదేనని శుక్లా స్పష్టం చేశారు. ఊహాగానాలకు ఆస్కారం లేదని ఆయన సూచించారు. రోహిత్ శర్మ తన టెస్ట్ కెరీర్‌తో భారత క్రికెట్‌కు అందించిన సేవలు, అతని ఆటలోని మేధస్సు, నాయకత్వ నైపుణ్యం సుదీర్ఘకాలం పాటు అభిమానుల మదిలో నిలిచిపోతాయి. అతను చూసిన ఎత్తులు, తట్టుకున్న దిగువలు, ఇవన్నీ కలిపి ఒక ఆత్మవిశ్వాసమైన ఆటగాడి పూర్తి చిత్రం తయారవుతుంది.

# పాక్‌కు యూఏఈ షాక్




దుబాయ్: భారత్‌తో యుద్ధం ప్రభావం పాకిస్థాన్ సూపర్ లీగ్ (పీఎస్ఎల్)పైనా పడింది. స్వదేశీ, విదేశీ క్రికెటర్లు పోటీపడుతున్న ఈ లీగ్‌ను ప్రస్తుతానికి వాయిదా వేస్తున్నట్టు పాక్ క్రికెట్ బోర్డు శుక్రవారం రాత్రి ప్రకటించింది. దేశ ప్రధాని షాబాజ్ షరీఫ్ ఆదేశాల మేరకు పీఎస్ఎల్‌ను వాయిదా వేయాలని నిర్ణయించుకున్నామని పీసీబీ తెలిపింది. అయితే, అంతకుముందు ఉదయం.. లీగ్‌లో మిగిలిన మ్యాచ్‌లను యూఏఈలో నిర్వహించనున్నట్టు పీసీబీ వెల్లడించింది. కానీ, ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా విదేశీ క్రికెటర్లు లీగ్‌లో కొనసాగేందుకు విముఖత చూపడం, స్వదేశాలకు తరలించాలని కోరడంతో వాయిదా నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. మరోవైపు, పీఎసఎల్ మ్యాచ్‌ల ఆతిథ్యానికి యూఏఈ క్రికెట్ బోర్డు (ఈసీబీ) కూడా విముఖత వ్యక్తం చేస్తున్నట్టు తెలిసింది. యూఏఈలో ఇండో-పాక్ క్రికెట్ అభిమానులు భారీ సంఖ్యలో ఉంటారు. ఇరుదేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో పీఎస్ఎల్‌ను నిర్వహిస్తే ఫ్యాన్స్ మధ్య ఘర్షణలు, శాంతి భద్రతల సమస్యలు ఏర్పడే అవకాశం ఉందని ఈసీబీ భావిస్తోందట. పైగా బీసీసీఐతో ఈసీబీకి బలమైన సంబంధాలు ఉండడంతో.. పీఎసఎల్‌కు నో చెప్పాలని అనుకొంటుందని సమాచారం.

# రక్షణ మంత్రిత్వ శాఖ గెజిట్ జారీ

పాకిస్థాన్‌తో యుద్ధం నేపథ్యంలో భారత సైన్యానికి సాయం అందించాలంటూ ప్రాదేశిక సైన్యానికి పిలుపు అందింది. ఈ మేరకు రక్షణ మంత్రిత్వ శాఖ గెజిట్ జారీ చేసింది. ప్రాదేశిక సైన్యం సేవలను ఉపయోగించుకునేందుకు భారత సైనిక అధ్యక్షుడికి పూర్తి అధికారం ఉందని చెప్పింది. సైన్యానికి అనుబంధంగా ఉంటూ ప్రాదేశిక సైన్యం చేయూత అందించనుంది.గతంలో కూడా సైన్యానికి ప్రాదేశిక సైనిక వర్గం సేవలు అందించింది. ఇప్పుడు కూడా సేవలు అందించబోతుంది. ఆపరేషన్ పరాక్రమ్, కార్గిల్ యుద్ధ సమయంలోనూ ప్రాదేశిక సైన్యం.. భారత సైనిక దళానికి సేవలు అందించింది. ఈ ప్రాదేశిక సైన్యంలో చాలా మంది ప్రముఖులు ఉన్నారు. లెఫ్టినెంట్ కల్నల్ హోదాలో టీమిండియా మాజీ కెప్టెన్‌లు మహేంద్ర సింగ్ ధోనీ, కపిల్ దేవ్

# భారత సైన్యం నుంచి ధోనీకి పిలుపు!




ఉండగా.. మాజీ కేంద్ర మంత్రి సచిన్ పైలెట్ కూడా ప్రాదేశిక సైన్యంలో కెప్టెన్ హోదాలో కొనసాగుతున్నారు. ప్రాదేశిక సైన్యం అనేది స్వచ్ఛంద పౌరులతో కూడిన సైనిక సంస్థ, వీరు దేశానికి అవసరమైనప్పుడు సేవ చేయడానికి శిక్షణ పొందుతారు.మహేంద్ర సింగ్ ధోనీకి 2011లో భారత ప్రాదేశిక సైన్యం గౌరవ లెఫ్టినెంట్ కల్నల్ హోదాను ప్రదానం చేసింది. ఇది క్రికెట్‌కు చేసిన సేవలకు గుర్తింపుగా దక్కింది. ధోనీ పారాట్రూపర్ శిక్షణ కూడా తీసుకున్నాడు. ఆ ట్రైనింగ్‌లో అర్హత కూడా సాధించాడు. 2019 వన్డే ప్రపంచకప్ పరాజయం అనంతరం.. ధోనీ తన బెటాలియన్‌తో కలిసి కాశ్మీర్ లోయలో దాదాపు 15 రోజుల పాటు పెట్రోలింగ్, గార్డ్, పోస్ట్ డ్యూటీ వంటి విధుల్లో పాల్గొన్నాడు. ఇది అతని అభ్యర్థన మేరకు ఆర్మీ హెడ్‌క్వార్టర్స్ అనుమతి ఇచ్చింది.ప్రాదేశిక సైన్యంలో ధోనీ గౌరవ హోదాలో ఉన్నందున, అవసరమైతే అతన్ని కూడా విధులకు పిలిచే అవకాశం ఉంది. కానీ ప్రత్యేకంగా ధోనీకి భారత సైన్యం నుంచి ఎలాంటి పిలుపు రాలేదు. ధోనీ తరహాలోనే క్రికెట్‌కు చేసిన సేవలకు గుర్తింపుగా కపిల్ దేవ్‌కు కూడా భారత ప్రాదేశిక సైన్యంలో గౌరవ లెఫ్టినెంట్ కల్నల్ హోదా దక్కింది. మాజీ కేంద్ర మంత్రి సచిన్ పైలెట్.. ప్రాదేశిక సైన్యంలో కెప్టెన్ హోదా కలిగి ఉన్నారు. ఆయన గౌరవ హోదాలో కాకుండా.. సాధారణ అధికారిగా ఇందులో చేరారు. ఇందుకు కావాల్సిన శిక్షణను ఆయన పూర్తి చేశారు. ఈ కఠిన సమయంలో భారత్ ఆర్మీకి ఈ ముగ్గురు ప్రముఖులు

# కమలహాసన్ ఈవెంట్‌వాయిదా




Raajkamal Films International
New # 404, (Old # 218), T.T.K Road, Alwarpet, Chennai - 600 018.
Phone: 044-2433 4140 Fax: 044-2434 6008

09.05.2025

**STATEMENT FROM KAMAL HAASAN**

**Art can wait. India comes first.**

In view of the developments at our nation's border and the current state of heightened alert, we have **decided to reschedule the audio launch of *Thug Life***, originally planned for the 16th of May.

As our soldiers stand firm on the frontlines with unflinching courage in defence of our motherland, I believe it is a time for quiet solidarity, not celebration. A **new date will be announced at a later, more appropriate time.**

At this time, our thoughts are with the brave men and women of our armed forces who stand vigilant, safeguarding our nation. As citizens, it is our duty to respond with restraint and solidarity. **Celebration must make way for reflection.**

– Kamal Haasan

కమల్ హాసన్ హీరోగా మణిరత్నం దర్శకత్వంలో తెరకెక్కుతున్న పాన్ ఇండియా సినిమా థగ్ లైఫ్. జూన్ 5న రిలీజ్ కానున్న ఈ సినిమా ఆడియో లాంచ్ ను ఘనంగా నిర్వహించాలని మేకర్స్ ప్లాన్ చేశారు. మే 16న ఈ సినిమా ఆడియో లాంచ్ ను చేయాలని ఆల్రెడీ ప్లాన్ చేయగా, తాజా పరిణామాల నేపథ్యంలో చిత్ర యూనిట్ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం దేశంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ఇది సెలబ్రేషన్స్ టైమ్ కాదని, మూవీ ఆడియో రిలీజ్ ఈవెంట్ ను మేకర్స్ పోస్ట్ పోన్ చేశారు. ఈ విషయాన్ని కమల్ హాసన్ స్వయంగా ఓ ప్రెస్ నోట్ ద్వారా తెలిపారు. మాతృభూమి పరిరక్షణలో పోరాటం చేస్తున్న ఈ టైమ్ లో మనం సెలబ్రేట్ చేసుకోవడం కరెక్ట్ కాదని వెల్లడించారు. మేం దేశ పౌరులుగా బాధ్యతతో వ్యవహరిస్తున్నాం, సైనికులకు మా మద్దతు తెలియచేస్తున్నాం, అందుకే మే 16న జరగాల్సిన ఆడియో రిలీజ్ ను వాయిదా వేస్తున్నామని, త్వరలోనే కొత్త డేట్ ను అనౌన్స్ చేస్తామని కమల్ తెలిపారు. 1987లో నాయకన్ సినిమాతో కమల్- మణిరత్నం కాంబినేషన్ లో సినిమా వచ్చింది. ఆ తర్వాత మళ్లీ ఇన్నేళ్లకు వీరి కాంబినేషన్ లో థగ్ లైఫ్ వస్తోంది. గ్యాంగ్ స్టర్, యాక్షన్ డ్రామా నేపథ్యంలో రూపొందుతున్న థగ్ లైఫ్ సినిమాలో త్రిష హీరోయిన్ గా నటిస్తుండగా, శింబు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాకు కమల్ హాసన్ నిర్మాతగా కూడా వ్యవహరిస్తున్నారు. ఆల్రెడీ ఈ సినిమా నుంచి రిలీజైన పోస్టర్లు, టీజర్ కు ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వస్తోంది.



# నా పిల్లలను అలా మాత్రం పెంచను : ఇలియానా

ఒకప్పుడు తెలుగు తెరపై అగ్ర కథానాయికగా వెలుగొందిన గోవా సుందరి ఇలియానా ప్రస్తుతం తన వ్యక్తిగత జీవితంపై పూర్తి దృష్టి సారించారు. త్వరలోనే రెండో బిడ్డకు ఆమె జన్మను ఇవ్వబోతున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా సోషల్ మీడియా వేదికగా అభిమానులతో ముచ్చటించిన ఇలియానా, పిల్లల పెంపకం మరియు నిజమైన ప్రేమ గురించి తన అమూల్యమైన అభిప్రాయాలను పంచుకున్నారు.కెరీర్‌లో ఉచ్ఛస్థితిలో ఉన్నప్పుడే తెలుగు చిత్రసీమకు దూరమై, బాలీవుడ్‌లో అడుగుపెట్టిన ఇలియానా, అక్కడ కూడా పలు చిత్రాల్లో నటించి మెప్పించారు. అయితే, గత కొంతకాలంగా సినిమాలకు విరామం ప్రకటించిన ఆమె, తన వ్యక్తిగత జీవితానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. ఇటీవల సోషల్ మీడియా ద్వారా అభిమానులతో నిర్వహించిన ఒక ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో ఇలియానా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఒక అభిమాని, "పిల్లలు మంచిగా పెరగాలంటే తల్లిగా ఏం చేయాలి? నిజమైన ప్రేమ అంటే ఏమిటి?" అని ప్రశ్నించారు. దీనికి ఇలియానా ఎంతో పరిణతితో కూడిన సమాధానమిచ్చారు."ప్రేమను 'సంపాదించుకోవాలి' అనే భావనతో మాత్రం నా పిల్లల్ని పెంచను. ఎందుకంటే, అది నేను అనుభవించిన అత్యంత చెత్త అనుభూతి" అని ఇలియానా తెలిపారు. "ప్రేమ అనేది స్వతహాగా ఉండాలి. అది సంపాదించుకుంటే వచ్చే వస్తువు కాదు. గౌరవం, ఆనందంలాగే ప్రేమ కూడా సహజంగా, స్వచ్ఛంగా ఉండాలి" అని ఆమె వివరించారు."నా పిల్లలను దయగల వ్యక్తులుగా, ఎల్లప్పుడూ సంతోషంగా, ఆరోగ్యంగా జీవించేలా పెంచాలనుకుంటున్నాను. ప్రతి తల్లిదండ్రులూ కోరుకునేది ఇదేనని నేను భావిస్తున్నాను. పిల్లలు తమ తల్లిదండ్రులచే ఎంతగా ప్రేమించబడుతున్నారో వారికి తెలిసేలా చేయడానికి నా వంతు కృషి చేస్తాను. సహజసిద్ధమైన తల్లి ప్రేమ, భావోద్వేగాలను నేను ఎంతగానో ఇష్టపడతాను" అని ఇలియానా తన మనసులోని మాటను పంచుకున్నారు.

# శ్రీవిష్ణుకి మరో హిట్



శ్రీ విష్ణు తాజా చిత్రంగా ఈ రోజున ప్రేక్షకుల ముందుకు 'సింగిల్' వచ్చింది. టీజర్ .. ట్రైలర్ జనంలోకి వచ్చేంతవరకూ పెద్దగా బజ్ లేదు. అయితే ఆ తరువాత కొన్ని వివాదాస్పదమైన అంశాలు అందరి దృష్టినీ ఈ సినిమా వైపుకు మళ్లించాయి. దానికి తోడు చాలా కాలం తరువాత ఒకేసారి హాట్ బ్యూటీలను తెరపై చూసే అవకాశం కూడా ఈ సినిమాతో కలిగింది. ఏదైతేనేం ఈ సినిమాకి మంచి ఓపెనింగ్స్ అయితే పడ్డాయి. శ్రీవిష్ణుకి సరైన హిట్ పడి చాలాకాలమే అయింది. అందువలన గట్టి హిట్ ఒకటి పడాల్సిందే అనే పట్టుదలతో ఆయన ఉన్నాడు. ఈ నేపథ్యంలో వచ్చిన 'సింగిల్' తో ఆయనకి హిట్ పడినట్టేనా? అనే ప్రశ్న రేజ్ అవుతోంది. థియేటర్ రెస్పాన్స్ అందుకు సమాధానంగా కనిపిస్తోంది. అందుకు అవసరమైన అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయనే టాక్ బలంగా వినిపిస్తోంది. కథ పాతదే అయినా ట్రీట్మెంట్ ఇంట్రెస్టింగ్ గా ఉందని అంటున్నారు. మేకింగ్ క్వాలిటీ విషయంలో మరింత శ్రద్ధ పెట్టవలసిందనీ అంటున్నారు. ఈ మధ్య కాలంలో సినిమాలలో కమెడియన్స్ చాలామంది కనిపిస్తున్నారు .. కానీ కామెడీనే కనిపించడం లేదు. అలా కాకుండా ఈ సినిమాలో కామెడీ బాగా వర్కౌట్ అయిందని చెబుతున్నారు. కొన్ని సినిమాలలో కథ .. మరికొన్ని సినిమాలలో కథనం .. పాటలు ఆ సినిమా సక్సెస్ లో ప్రధానమైన పాత్రను పోషిస్తూ ఉంటాయి. అలా చూసుకుంటే సంభాషణలు .. సన్నివేశాలు ఈ సినిమాను సక్సెస్ దిశగా నడిపించే అవకాశాలు ఉన్నాయనే అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.

# సైనికుల సంక్షేమం కోసం అల్లు అరవింద్ స్ఫూర్తి!



ఇండియా – పాక్ వార్ దృశ్యాలు గగుర్పాటుకు గురి చేస్తున్నాయి. పాక్ ఉగ్ర మూకలపై భారతదేశం ఆధిపత్యం సాధించింది. దీనికి ప్రజలు, సెలబ్రిటీల నుంచి మద్ధతు లభిస్తోంది. క్రూరమైన ఉగ్రవాదులను మట్టుపెడుతున్న భారతీయ సైన్యం పనితనానికి దేశవ్యాప్తంగా ప్రశంసలు కురుస్తున్నాయి. ఆపత్కాలంలో మేమున్నాం అంటూ స్పందించే టాలీవుడ్ లో తొలిగా భారత సైన్యానికి విరాళాల రూపంలో తమవంతు సాయం చేసేందుకు అగ్రనిర్మాత అల్లు అరవింద్ ముందుకు వచ్చారు. ఈరోజు విడుదలైన సింగిల్ మూవీ మొదటి రోజు కలెక్షన్స్ నుంచి కొంత భాగాన్ని సైనికులకు విరాళంగా ఇస్తున్నామని ప్రకటించారు. దేశం కోసం ప్రజల్ని కాపాడటం కోసం తమ ప్రాణాలను సైతం లెక్క చేయక సైనికులు పోరాడుతున్నారు. వారి సంక్షేమం కోసం సహాయం చేయడం ప్రతి పౌరుడి బాధ్యత. మా వంతు విరాళంగా సింగిల్ మూవీ మొదటి రోజు వసూళ్ల నుంచి కొంత మొత్తాన్ని సైనికుల సంక్షేమం కోసం అందిస్తున్నాం.. అని అరవింద్ ప్రకటించారు. అల్లు అరవింద్ ప్రకటన అందరిలో స్ఫూర్తి నింపుతోంది. మరింత మంది టాలీవుడ్ ప్రముఖులు ముందుకు వచ్చి భారత సైన్యం సాయానికి ప్రేరణనిచ్చే ప్రకటన ఇది. ప్రకృతి వైపరీత్యాలు, వరదల సమయంలో ప్రతిసారీ టాలీవుడ్ సాయానికి ముందుకు వస్తోంది. వరదల్లో మునిగిన నగరాల పునర్నిర్మాణం కోసం తెలుగు స్టార్లు ఆర్థిక విరాళాల్ని ప్రకటించారు. ఇప్పుడు ఆర్మీ బలోపేతానికి విరాళాలు అవసరం. తెలుగు ప్రజలు కూడా పాక్ పై పోరాడుతున్న భారతీయ సైనికుల కోసం సాయానికి తమవంతుగా ముందుకు వస్తున్నారు. ప్రజలు, సెలబ్రిటీల నుంచి మద్ధతు సైనికులకు మరింత బలాన్నిస్తుందనడంలో సందేహం లేదు.






# 'పెద్ది'లో శ్రీలీల ఐటమ్ సాంగ్?

అల్లు అర్జున్, సుకుమార్ కాంబోలో వచ్చిన పుష్ప 2 సినిమాలో కిస్సిక్ అంటూ శ్రీలీల చేసిన ఐటమ్ సాంగ్ సినిమాను మరో స్థాయికి తీసుకు వెళ్లింది. అందుకే శ్రీలీల క్రేజ్ కూడా పాన్ ఇండియా రేంజ్‌లో పెరిగింది. కిస్సిక్ కారణంగానే బాలీవుడ్‌లో సినిమాను చేసే అవకాశంను దక్కించుకుంది. తమిళనాట కూడా ఈ భామ ఒక సినిమాను చేస్తోంది. హీరోయిన్‌గా వరుసగా సినిమాలు చేస్తున్న శ్రీలీల త్వరలోనే తెలుగులో ఒక బిగ్ సినిమాలో ఐటమ్ సాంగ్ చేయబోతుందనే వార్తలు వస్తున్నాయి.రామ్ చరణ్ హీరోగా ఉప్పెన దర్శకుడు బుచ్చి బాబు దర్శకత్వంలో రూపొందుతున్న పెద్ది సినిమాలో హీరోయిన్‌గా జాన్వీ కపూర్ నటిస్తున్న విషయం తెలిసిందే. బుచ్చి బాబు ఈ సినిమా కోసం ఒక స్పెషల్ సాంగ్‌ను ప్లాన్ చేస్తున్నాడట. ఈ పాటను శ్రీలీలతో చేయిస్తే ఎలా ఉంటుంది అనే విషయాన్ని నిర్మాతలు చర్చించారని సమాచారం. పుష్ప 2 సినిమాలో శ్రీలీల ఐటమ్ సాంగ్‌తో ఆకట్టుకుంది. దీంతో 'పెద్ది'లో శ్రీలీలను ఐటమ్ సాంగ్ కు ఎంపిక చేస్తే బాగుంటుదని ఫిల్మ్‌మేకర్స్ భావిస్తున్నారట. ఏఆర్ రెహమాన్ సంగీతం అందించే ఈ పాట సమ్‌థింగ్ స్పెషల్‌గా ఉంటుందట.